



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 120 | సోమవారం 6 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## హామీలు బారెడు.. అమలు మూరెడు

- వైసీపీ, కూటమి ప్రభుత్వాలకు తేడా లేదు
- ఆటో డ్రైవర్లకు రెండూ మోసం: షర్మిల



**అమరావతి- సూర్య వాస్తవం అక్టోబరు 5:** ఆటో డ్రైవర్లను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వానికీ, కూటమి సర్కారుకూ తేడాలేదని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. గతంలో జగన్ 2.60 లక్షల మంది ఆటో డ్రైవర్లకు పదివేల రూపాయల చొప్పున ఇస్తే, కూటమి ప్రభుత్వం 2.90 లక్షల మందికి రూ.15 వేల చొప్పున ఇచ్చిందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆటోడ్రైవర్లను మోసం చేయడంలో దొందూదొందేనని విమర్శించారు. బ్యాడ్జి ఉన్న ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15 వేలు ఇస్తామని కూటమి నేతలు మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో బ్యాడ్జీ కలిగిన ఆటో డ్రైవర్లు 13 లక్షల మంది ఉంటే, జగన్ అందులో పదిశాతానికి లోపే(యజమానులకు) అమలు చేశారని, ఇప్పుడు చంద్రబాబూ అదే విధానం అమలు చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హామీలు బారెడుంటే, అమలు మాత్రం మూరెడేనని ఆరోపించారు.

## తిరుమల తరహాలో శ్రీశైలం అభివృద్ధి

- పుణ్యక్షేత్ర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు
- ఏటా లక్షల మంది భక్తులు వస్తున్నారు
- తదనుగుణంగా వసతులు పెంచాలి
- ప్రధాన రహదారులతో అనుసంధానం
- 2 వేల హెక్టార్ల అటవీ భూమి కేటాయించాలని కేంద్రాన్ని అడుగుదాం
- ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దాలి: సీఎం
- 16న ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ఉన్నతాధికారులకు సూచనలు
- వర్చువల్‌గా పాల్గొన్న డిప్యూటీ సీఎం
- శబరిమల, ఇతర ఆలయాలను పరిశీలించి అభివృద్ధి చేద్దామని పవన్ సూచన



**అమరావతి-సూర్య వాస్తవం అక్టోబరు 5:** తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆదివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం అభివృద్ధిపై సమీక్షించారు. దేవదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఏటా లక్షల సంఖ్యలో శ్రీశైలం ఆలయానికి భక్తులు వస్తున్నందున మెరుగైన సదుపాయాలు ఎలా కల్పించాలి, మాస్టర్‌ప్లాన్, అటవీ శాఖ అంశాలపై సమావేశంలో చర్చించారు. ఆలయ అభివృద్ధికి 2 వేల హెక్టార్ల అటవీభూమి కేటాయించాల్సిందిగా కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. ఈ నెల 16న ప్రధాని మోదీ శ్రీశైలానికి వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా, పర్యావరణహితంగా అన్ని రకాలుగా

- మిగతా 2లో..

## బిహార్ ఎన్నికలు నవంబరు 22లోపే

- ఓటర్లకు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ పిలుపు
- ఎన్నికల సన్నద్ధతపై పట్నాలో సమీక్ష

**న్యూఢిల్లీ- సూర్య వాస్తవం అక్టోబరు 5:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు.. శాసనసభ పదవీకాలం ముగిసే నవంబరు 22వ తేదీలోపే జరుగుతాయని ఎన్నికల ప్రధాన కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ స్పష్టంచేశారు. ఛఠ్ పూజ(ఈ నెల 25 నుంచి 28 వరకు) మాదిరిగానే ఓటింగ్‌లోనూ ఆనందోత్సాహాలతో పాల్గొనాలని రాష్ట్ర ఓటర్లకు పిలుపిచ్చారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేశామన్నారు. ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్)ను చట్టబద్ధంగానే చేపట్టామని చెప్పారు. త్వరలోనే దీనిని దేశవ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. రెండ్రోజుల రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆదివారం రెండో రోజు ఆదివారం ఆయన పట్నాలో సహచర ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలతో కలిసి అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల అధికారులతో సమీక్ష జరిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బూత్



స్థాయి అధికారు(బీఎల్‌వో)లు కూడా దీనికి హాజరయ్యారు. బిహార్ ఎన్నికలతో మొదలయ్యే పలు సంస్కరణలను సీఈసీ విశదీకరించారు. ఇక నుంచి ఈ రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా పోలింగ్ కేంద్రానికి 1,200 మంది మాత్రమే ఓటర్లు ఉంటారని చెప్పారు.

- మిగతా 2లో..

## భారీగా పతనమైన టమాటా ధర..

- ధర్నాకు దిగిన రైతులు



**కర్నూలు-సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** పత్తికొండ మార్కెట్లో టమాటా ధరలు భారీగా పతనం అయ్యాయి. మార్కెట్‌లో కిలో టామాటా రూపాయి ధర పలుకుతుండటంతో.. రైతులు లబోదిబో అంటున్నారు. ధర లేకపోవడంతో టమాటాలను రోడ్లపై పారబోశారు అన్నదాతలు. అనంతరం టామాటా రైతులు ధర్నాకు దిగారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

- మిగతా 2లో..

## ఆరోగ్యశాఖలో ఫైళ్ల పంపకం

- మంత్రి వద్దకు 17 కీలక అంశాలు మాత్రమే
- మిగిలినవి కార్యదర్శుల స్థాయిలో క్లియరెన్స్
- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆమోదం
- మంత్రి సత్యకుమార్ వెల్లడి



- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ఏపీపీఎస్సీలో లీకు వీరుడు!

- అనధికార సోషల్ మీడియాలో అధికారిక సమాచారం
- ముందే లీక్ చేస్తున్న కమిషన్ సభ్యుడు
- గోప్యంగా ఉంచాల్సిన విషయాలూ వెల్లడి
- అభ్యర్థుల అభిప్రాయాలు సేకరణ
- తాజా ర్యాంకింగ్ జాబితాలపై పోల్స్
- వైసీపీ హయాంలో సుధీర్ నియామకం
- జగన్‌కు సమీప బంధువనే ప్రచారం
- సర్వం తానే అన్నట్టుగా వ్యవహారం
- సర్కారుకు నిరుద్యోగుల సంఘం ఫిర్యాదు

**అమరావతి- సూర్య వాస్తవం అక్టోబరు 5:** లక్షలాది మంది నిరుద్యోగుల కలలను సాకారం చేసే రాజ్యాంగ బద్ధమైన సంస్థ ఏపీపీఎస్సీ. దీని నుంచి ఎలాంటి ప్రకటన వచ్చినా నిరుద్యోగులను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఇప్పటి వరకు ఏపీపీఎస్సీకి ఎలాంటి సోషల్ మీడియా ఖాతా లేదు. కానీ, కమిషన్ సభ్యుడు పరిగె సుధీర్ అత్యుత్సాహానికి పోయారు. తనే సొంతంగా ఓ టెలిగ్రామ్ గ్రూప్‌ను సృష్టించి.. ఏపీపీఎస్సీకి సంబంధించిన సమాచారాన్ని అనధికారికంగా ముందే వెల్లడిస్తున్నారు. అంతేకాదు.. అభ్యర్థుల నుంచి పలు కీలక విషయాలపై సమాచారం సేకరిస్తున్నారు. ఈ వ్యవహారంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. "గ్రూప్1, 2 ఫలితాలకు ముందు జనరల్ ర్యాంకింగ్ జాబితాలు విడుదల చేయాలా?. వద్దా?. గ్రూప్-2 అభ్యర్థులకు పోస్టు ప్రాధాన్యత ఎంపికకు మరో అవకాశం ఇవ్వాలా? వద్దా?. ఉద్యోగాల భర్తీలో కంప్యూటర్ ప్రొఫిషియన్సీ పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తే బాగుంటుంది?. అపాయింట్‌మెంట్‌కు ముందా? తర్వాతా?." అంటూ.. టెలిగ్రామ్‌లో పోల్ నిర్వహిస్తున్నారు. అంతేకాదు ఏపీపీఎస్సీ ప్రకటించాల్సిన పలు అధికారిక నిర్ణయాలు ముందుగానే ఆయన టెలిగ్రామ్ గ్రూప్‌లో ప్రకటిస్తున్నారు. ప్రభుత్వానికి గోప్యంగా పంపే కీలక ప్రతిపాదనలనూ టెలిగ్రామ్‌లో పోస్ట్ చేస్తున్నారు. ఒక్కముక్కలో చెప్పాలంటే అనధికారికంగా ఆయన మరో వ్యవస్థను నడుపుతున్నారు. కమిషన్‌లో సభ్యుడిగా ఉంటూ ఇలా పోల్స్ నిర్వహించడం, అధికారిక నిర్ణయాలు, ప్రతిపాదనలను బహిర్గతం చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై నిరుద్యోగుల సంఘం ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. మరోవైపు ఆయన నిర్వహిస్తున్న పోల్స్‌తో అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు.

**అప్పట్లో ట్విట్టర్..**

గత వైసీపీ ప్రభుత్వంలో పరిగె సుధీర్ కమిషన్ సభ్యుడిగా నియమితులయ్యారు. 'సమాజ సేవ'(సోషల్ సర్వీస్) కోటాలో ఆయన ఏపీపీఎస్సీలోకి వచ్చారు. మాజీ సీఎం జగన్‌కు బంధువు అని ప్రచారం ఉంది. కమిషన్ నిబంధనల ప్రకారం చైర్మన్, కార్యదర్శిలు మాత్రమే అధికారిక నిర్ణయాలు ప్రకటించాలి. కానీ, ఆయన కమిషన్ సభ్యుడిగా నియామకం అయినప్పటి నుంచీ సోషల్ మీడియా వేదికగా అనధికారికంగా కమిషన్ నిర్ణయాలు ప్రకటిస్తూ వస్తున్నారు.

- మిగతా 2లో..

## తిరుమల తరహాలో శ్రీశైలం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఈ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు. అందుకోసం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రధానంగా శ్రీశైలానికి జాతీయ రహదారులను అనుసంధానం చేసేలా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. భక్తులు పెరుగుతున్నందున ఆలయ సమగ్రాభివృద్ధికి సత్వర చర్యలు అవసరమని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల నుంచీ లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున సౌకర్యాలు విస్తరించాలన్నారు. శబరిమల, ఇతర ప్రముఖ దేవాలయాల్లో సౌకర్యాలు పరిశీలించి అభివృద్ధి చేద్దామని సూచించారు. శ్రీశైలాన్ని ఆదర్శప్రాయ యాత్రాస్థలంగా తీర్చిదిద్దేందుకు దేవదాయ, అటవీ, పర్యాటక శాఖల నడుమ సమన్వయం అవసరమన్నారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపైనా అధికారులకు తగు సూచనలు చేశారు. ఆలయంలో మల్లికార్జునస్వామి దర్శనానికి భక్తులు వెళ్లేందుకు, బయటకు రావడానికి ఇప్పుడు ఒకే మార్గం ఉంది. బయటకు వచ్చేందుకు వేరే మార్గం ఏర్పాటుపైనా సమీక్షలో చర్చించారు.

## ఆరోగ్యశాఖలో ఫైళ్ల పంపకం

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి, అక్టోబరు 5:** సత్వర నిర్ణయాలతో పాలనలో వేగాన్ని పెంచాలన్న ఉద్దేశంతో ఆరోగ్య శాఖలో ఫైళ్ల వికేంద్రీకరణకు మంత్రి సత్యకుమార్ శ్రీకారం చుట్టారు. దీనిపై ఆదివారం ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆరోగ్య శాఖలో మొత్తం 45 ప్రధాన విషయాల్లో 17 అంశాలకు సంబంధించిన ఫైళ్లు మాత్రమే మంత్రి వద్దకు వచ్చేలా.. మిగతావి ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారుల స్థాయిలోనే నిర్ణయం తీసుకోనేలా రూపొందించిన ప్రణాళిలకు మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. సీఎం ఆదేశాల మేరకు ఫైళ్ల వికేంద్రీకరణ తీసుకొచ్చామని మంత్రి సత్యకుమార్ వివరించారు. పలు విషయాల్లో ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి, మంత్రిత్వ శాఖలోని మధ్య స్థాయి అధికారులు, వివిధ విభాగాధిపతులు నిర్ణయాలు తీసుకుంటే సరిపోతుందని నిర్ణయించారు. ఉన్నతాధికారులతో పలు దఫాలు చర్చించి, నిర్ణయాధికార వికేంద్రీకరణపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించామన్నారు. విధానపర విషయాలు, క్యాబినెట్, చట్టసభలకు సంబంధించినవి, సీఎం ఆదేశాలు, సూచనలకు సంబంధించినవి, సిబ్బంది నియామకాలు, విజిలెన్స్‌కు సంబంధించిన, ఉన్నతస్థాయి అధికారులు, సిబ్బందికి చెందిన సర్వీసు విషయాలు, కొత్త కాలేజీలు, ఆస్పత్రుల ఏర్పాటు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు, తాత్కాలిక సిబ్బంది రెగ్యులరైజేషన్, రాష్ట్ర విభజన చట్టానికి సంబంధించిన అంశాలకు సంబంధించిన ఫైళ్లు మాత్రమే మంత్రి వద్దకు వస్తాయన్నారు. వివిధ స్థాయిల్లో నిర్ణయ సాధికారత కల్పించి అధికారులు, సిబ్బందిలో బాధ్యత, జవాబుదారీతనాన్ని పెంచడం, వేగంగా నిర్ణయాలు తీసుకోవడం, సిబ్బంది ఉత్పాదకతను పెంచడం ఈ వికేంద్రీకరణ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.

## ఏపీపీఎస్సీలో లీకు వీరుడు!

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వంలో 'ట్విట్టర్' వేదికగా కమిషన్ నిర్ణయాలను ప్రకటించేవారు. పరీక్షల తేదీలు, నిర్వహణలో మార్పులు లాంటి అధికారిక సమాచారం అంతా ఆయన ట్విట్టర్‌లో ముందుగానే వెల్లడించేవారు. ఆ తర్వాత కమిషన్ అధికారికంగా ప్రకటనలు జారీచేసేది. ప్రభుత్వం మారిన తర్వాత టెలిగ్రామ్ గ్రూప్ సృష్టించారు. దీనిలో ప్రస్తుతం 3,600 మంది నిరుద్యోగులు ఉన్నారు. కమిషన్ నిర్ణయాలు, ప్రతిపాదనలు అన్నీ ఆయన దీనిలో పోస్టు చేస్తున్నారు. కమిషన్ కంటే ముందుగానే నిర్ణయాలు ప్రకటించడమే తప్పయితే, అసలు గోప్యంగా ఉంచాల్సిన ప్రతిపాదనలు కూడా బహిర్గతం చేస్తున్నారు. దీంతో రాబోయే నోటిఫికేషన్లు ఎలా ఉంటాయో, ఎలాంటి మార్పులు వస్తాయోనని అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు. ఆయన స్వయంగా కమిషన్‌లో సభ్యుడు కావడంతో ఎక్కువ మంది నిరుద్యోగులు ఆయన ప్రకటనలు నమ్ముతున్నారు. అలాగే చైర్‌పర్సన్ స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలపై అనధికారికంగా పోల్స్ నిర్వహించడంపైనా ఆందోళన వ్యక్తమవుతోంది. పోల్స్‌లో నిరుద్యోగుల అభిప్రాయాలను చైర్‌పర్సన్‌కు వివరించి సానుకూల నిర్ణయం వచ్చేలా చూస్తానని హామీలూ ఇస్తున్నారు.

**ఉద్యోగ సమాచారం చెప్పేస్తారు!**

ఇక ఉద్యోగం వస్తుందా? రాదా? అనే సమాచారాన్ని ఎవరైనా వ్యక్తిగతంగా మెసేజ్ చేసి అడిగితే సుధీర్ సమాధానం చెబుతున్నారని నిరుద్యోగులు చెబుతున్నారు. ఈ క్రమంలో కమిషన్ అధికారికంగా ప్రకటించాల్సిన ఫలితాలను ముందే ఎలా చెప్పలగలుగుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే గ్రూప్-2 రాసిన కొందరు అభ్యర్థులతో ఆయన ఇటీవల సమావేశమైన ఫొటోలు వెలుగు చూశాయి. కమిషన్ నిబంధనల ప్రకారం చైర్‌పర్సన్ లేదా కార్యదర్శిని మాత్రమే నిరుద్యోగులు సమస్యలు, సందేహాలపై కలుస్తారు. సభ్యులను నిరుద్యోగులు కలవరు. కానీ, ఆయన్ను ఎందుకు కలిశారని నిరుద్యోగుల సంఘం ప్రశ్నిస్తుండడం గమనార్హం.

## భారీగా పతనమైన టమాటా ధర..

(మొదటి పేజీ తరువాయి)

దీంతో మంత్రాలయం-బెంగళూరు రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. పండించిన పంటకు ధర నిర్ణయించే హక్కు రైతున్నకు లేకపోవడంతో మార్కెట్‌లో దళారీలు చెప్పిన ధరకే రైతులు అమ్ముకోవాల్సి వస్తోంది. దీంతో రైతులకు ఈ కష్టాలు తప్పడం లేదు. కూరగాయల సాగు కలిసొస్తుందేమోనన్న ఆశతో సాగు చేసిన రైతులు.. టమాటా కోతకు వచ్చే సమయానికి మార్కెట్‌లో ధరలు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి దళారులను, ధరలను నియంత్రణ చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## కరూర్ తొక్కిసలాటలో ప్రచారరథం సీజ్

### డ్రైవర్‌పై కేసు నమోదు



**చెన్నై- సూర్య వాస్తవం అక్టోబరు 5:** కరూర్ తొక్కిసలాట ఘటనకు ముందు టీవీకే చీఫ్ , నటుడు విజయ్ ప్రచారరథం ఇద్దరు యువకులను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆ ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వారు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆ ప్రచారరథాన్ని సీజ్ చేశారు. ఆ వాహనం నడిపిన డ్రైవర్‌ను విచారిస్తున్నారు. ఇటీవల తమిళనాడులోని కరూర్ జిల్లాలో విజయ్ నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఎందుకంటే ఈ ఘటనలో ఏకంగా 41 మంది మరణించారు. 80 మందికిపైగా గాయపడిన విషయం విదితమే. ఇదిలావుంటే ఈ ఘటనపై దర్యాప్తు కోసం ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలో పోలీసులు మరో కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశారు.

# బిహార్ ఎన్నికలు నవంబరు 22లోపే

(మొదటి పేజీ తరువాయి)

'బిహార్‌లోని వైశాలి ప్రపంచానికే ప్రజాస్వామ్య మార్గాన్ని ఎలా చూపిందో.. అదే విధంగా ఓటర్ల జాబితాల ప్రక్షాళనలో వీరు దేశానికే స్ఫూర్తిగా నిలిచారు' అని కొనియాడారు. ప్రతి ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాల సవరణ ప్రజాప్రాతినిధ్య చట్టప్రకారం చట్టబద్ధమేనని.. ఎన్నికలు ముగిశాక సవరించడం కుదరదని గుర్తుచేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సెప్టెంబరు 30న ఓటర్ల జాబితాను ప్రచురించామని.. చేర్పులు, తొలగింపులపై అభ్యంతరాలున్నా.. అర్హులైన వారిని చేర్చకపోయినా.. అభ్యంతరాలు తెలియజేసేందుకు ఇప్పటికీ పది రోజుల వ్యవధి ఉందని చెప్పారు. అన్ని అభ్యంతరాలను ఓటర్ నమోదు అధికారు(ఈఆర్‌వో)ల స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. నామినేషన్లు మొదలు కాగానే ఓటర్ల జాబితా నిశ్చలంగా ఉంటుందని.. ఎన్నికల ప్రక్రియ ముగిసేదాకా అందులో మార్పులకు ఆస్కారం ఉండదన్నారు.

**పారదర్శకత కోసం 17 సంస్కరణలు..**

ఎన్నికల ప్రక్రియలో నిష్పాక్షికత, పారదర్శకత కోసం 17 సంస్కరణలను బిహార్ ఎన్నికల నుంచే ఎన్నికల కమిషన్ శ్రీకారం చుడుతోందని జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. వీటిలో పోలింగ్ సందర్భంగా కొన్ని, ఓట్ల లెక్కింపు సమయంలో కొన్ని అమలవుతాయన్నారు. ఇకపై ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1,200 మందికి మించి ఓటర్లు ఉండరని స్పష్టంచేశారు. ప్రస్తుతం 1,500 మంది ఓటర్లు ఉంటున్నారు. తాజా సవరణతో బిహార్లో ఇప్పుడున్న 77,895 పోలింగ్ కేంద్రాలు 90,712కి పెరుగుతాయి. బీఎల్‌వోలు గుర్తింపు కార్డులు ధరించడం తప్పనిసరి. ప్రతి పోలింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తారు. పోలింగ్ కేంద్రాల వెలుపల ఓటర్లు తమ మొబైల్ ఫోన్లను డిపాజిట్ చేసేందుకు ఒక కేంద్రం ఏర్పాటుచేస్తారు. ఎన్నికల గుర్తు ఉన్నప్పటికీ.. ప్రస్తుతం ఈవీఎంలోని బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థి ఫొటో బ్లాక్ అండ్ వైట్‌లో ఉంటోంది. వారిని గుర్తించడం కష్టంగా ఉంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఫొటోలు ఇక కలర్‌లో ఉంటాయి. బిహార్‌తో మొదలుపెట్టి ఇక దేశవ్యాప్తంగా ఇదే అమలవుతుంది. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎంత మంది ఉంటారో ప్రిసైడింగ్ అధికారి ఇచ్చే ఫాం-17సీకి, ఈవీఎం కౌంటింగ్ యూనిట్‌లో పోలైన ఓట్లల సరిపోలనప్పుడు వీవీప్యాట్లన్నిటినీ పూర్తిగా లెక్కిస్తారు. ఇక మీదట ఓట్ల లెక్కింపులో తుది రెండు రౌండ్ల ముందు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ఓట్లను రీకౌంట్ చేస్తారు.


**ఆధార్ గుర్తింపు కార్డు మాత్రమే..**

గుర్తింపు ధ్రువపత్రాల్లో ఆధార్‌ను చేర్చడంపై జ్ఞానేశ్‌కుమార్ స్పష్టత ఇచ్చారు. అది గుర్తింపు కార్డు మాత్రమేనన్నారు. అదీగాక ఆధార్ నంబర్ ఇవ్వాలని ఎన్యుమరేషన్ ఫాంలో ఎన్నికల కమిషనే కోరిందని గుర్తుచేశారు. 'సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. ఆధార్ చట్టం కింద కూడా ఆధార్ కార్డును పుట్టినరోజు, చిరునామా, పౌరసత్వాలకు ధ్రువీకరణగా పరిగణించడానికి వీల్లేదు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 26వ సెక్షన్ ప్రకారం అది ఐచ్ఛికం మాత్రమే' అని ఆయన వివరించారు.

# ఇందిరమ్మ రాజ్యంలో మైనార్టీలకు అండ

**- జూబ్లీహిల్స్‌లో ఖబ్రస్థాన్‌కు స్థలం: మంత్రి అడ్లూరి**

**హైదరాబాద్- సూర్య వాస్తవం అక్టోబరు 5:** ఇందిరమ్మ రాజ్యంలో మైనార్టీలకు అండగా ఉంటున్నామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకర్గం రహమత్‌నగర్‌లో ముస్లింల కోసం ఖబ్రస్థాన్ స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం ఆదేశాలను విడుదల చేసిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆదివారం రహమత్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మైనార్టీ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి అడ్లూరి మాట్లాడుతూ.. ఖబ్రస్థాన్ అభివృద్ధికి ప్రత్యేక ని?ధులు కేటాయిస్తామని, లైటింగ్, డ్రైనేజీ, రోడ్లు, నీటి సదుపాయాలతో పాటు బౌండర్ వాల్ నిర్మిస్తామని పేర్కొన్నారు. కాగా, హైదరాబాద్‌లోని ఎర్రగడ్డలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన మైనార్టీస్ బాలికల రెసిడెన్షియల్ జూనియర్



కళాశాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ కళాశాల మైనార్టీల విద్యాపునరుజ్జీవనంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బకాయిల చెల్లింపునకు చర్యలు**

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఉపకారవేతనాల పెండింగ్ బకాయిలు విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఢిల్లీ పర్యటన నుంచి తిరిగి హైదరాబాద్‌కు రాగానే ఆయనతో సమావేశమై ఆ బకాయిలపై చర్చిస్తానన్నారు. వీలైనంత త్వరలో ఆయా పాఠశాలల యాజమాన్యాలకు రావాల్సిన డబ్బులు అందిస్తామన్నారు. ఆదివారం 'ఆంధ్రజ్యోతి'లో 'ఉపకార వేతనాలు వచ్చేదాకా రావొద్దు!' శీర్షికన ప్రచురితమైన కథనంపై సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడారు. సమస్య తీవ్రతను ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత తొందరలో బకాయిలు విడుదల అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అయితే.. పూర్తిస్థాయిలో పెండింగ్ బకాయిలు విడుదల అయ్యేంత వరకు తాము విద్యార్థులను పాఠశాలలకు రానివ్వబోమని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ తీర్మానించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం వల్ల తమ పిల్లల చదువులకు ఇబ్బంది ఎదురవుతుందని.. పాఠశాలలకు అనుమతించాలని కొందరు తల్లిదండ్రులు ఆదివారం మేనేజ్‌మెంట్‌లను సంప్రదించినట్లు తెలిసింది.

# భూటాన్‌ను ముంచెత్తిన వరదలు

**థింపు- సూర్య వాస్తవం అక్టోబరు 5:** కొద్దిరోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో పొరుగుదేశం భూటాన్‌లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. నదీ పరివాహక ప్రాంతాల్లో ఆకస్మిక వరదల కారణంగా వేలాది మంది ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. దీంతో వారికి సహాయం అందించేందుకు భారత సైన్యం రంగంలోకి దిగింది. భూటాన్ అధికారులు, భారత సైనికులు సంయుక్తంగా చేపట్టిన సహాయక చర్యల్లో భాగంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న భూటాన్ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రతికూల వాతావరణం కారణంగా బాధితులను తరలిస్తున్న భూటాన్ హెలికాప్టర్ పని చేయక పోవడంతో ఆ దేశం భారత్‌ను అత్యవసరం సాయం కోరిందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

వెంటనే స్పందించిన భారత్ సైన్యం వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా తరలించి.. వారికి తక్షణ వైద్య సహాయం అందేలా రెండు హెలికాప్టర్లను మోహరించిందని తెలిపాయి.మరోవైపు



నేపాల్‌లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో తూర్పు నేపాల్‌లో శనివారం రాత్రి కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 14 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. గత 36 గంటలుగా కురుస్తున్న భారీ వర్షాలకు నేపాల్‌లోని పలు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. కొండచరియలు విరిగి పడటం, ఆకస్మిక వరదలు, రహదారులు బ్లాక్ కావడంతో పాటు వంతెనలు కొట్టుకు పోయాయని అధికారులు ఆదివారం తెలిపారు. ఈ ఘటనల్లో సుమారు 22మంది మరణించారని అన్నారు. భారత్‌కు తూర్పు సరిహద్దుగా ఉన్న ఇలాం జిల్లాలో వేర్వేరు కొండచరియలు విరిగిపడి 18 మంది మరణిం చారని పోలీస్ ప్రతినిధి బినోద్ తెలిపారు.

దక్షిణ నేపాల్‌లో పిడుగులు పడి ముగ్గురు మరణించగా, తూర్పు నేపాల్‌లోని ఉదరుపూర్ జిల్లాలో వరదల కారణంగా ఒకరు మరణించారని అన్నారు. ఆగేయ నేపాల్‌లోని కోషి నది ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తోందన్నారు. నదిలో నీటి ప్రవాహం సాధారణం కన్నా రెండింతలు ఉన్నట్టు తెలిపారు. 56 సూయిజ్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని అన్నారు.వరదల్లో శనివారం 11మంది కొట్టుకు పోయారని, వారి కోసం గాలిస్తున్నామని అన్నారు. వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని జాతీయ విపత్తు ప్రమాద తగ్గింపు, నిర్వహణ అథారిటీ (ఎన్‌డీఆర్ఆర్ఎంఎ) ప్రతినిధి శాంతి మహత్ తెలిపారు. కొండచరియలు విరిగిపడటంతో రహ దారులు బ్లాక్ అయ్యాయని, వందలాది మంది ప్రయాణికులు చిక్కుకుపోయారన్నారు. వర్షాలకు దేశీయ విమానాలు తీవ్రంగా ప్రభావితమ య్యాయ న్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# ట్రంప్ సుంకాలపై సీపీఐ(ఎం) నిరంతర పోరాటం

**తిరుపతి- సూర్య వాస్తవం అక్టోబరు 5:**

భారతదేశాన్ని బెదిరించేలా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలపై భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నిరంతర పోరాటాన్ని కొనసాగిస్తుందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కమిటీ సమావేశాలు ఈ నెల 5,6 తేదీల్లో విజయవాడలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం అధ్యక్షతన జరుగుతున్నాయి. ఈ సందర్భంగా "భారతపై ట్రంప్ సుంకాల యుద్ధం" అనే పుస్తకాన్ని పార్టీ ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కె.లోకనాథంతో కలిసి ఆయన ఆవిష్కరించారు. బీవీ రాఘవులు మాట్లాడుతూ.. భారతదేశ ఉత్పత్తులపై అమెరికా 50శాతం పన్ను విధిస్తూ ఏకపక్షంగా ప్రకటించడం దారుణమని, రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్నామని అదనంగా మరో 25శాతం పన్ను విధించడం మన సార్వభౌమత్వానికి గొడ్డలిపెట్టు వంటిదన్నారు.

ప్రజలకు అవసరమైన వాటిని ఏ దేశం నుంచి దిగుమతి చేసుకోవాలో ఆ దేశం నిర్ణయించుకునే హక్కుందని, కానీ దీనికి భిన్నంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మన దేశం ఎక్కడ, ఏం కొనాలో బెదిరించి, లొంగదీసుకునే స్థితికి చేరుకోవడం గర్హనీయమన్నారు. దానికి ధీటుగా జవాబివ్వడంలో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం లేకపోవడం శోచనీయమన్నారు. అనేక చిన్న చిన్న దేశాలు చూపిన ధైర్యాన్ని, మన కేంద్ర ప్రభుత్వం చూపలేకపోవడం, అమెరికాకు అణిగిమణిగి ఉండేలా అవమానకరంగా వ్యవహరించడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు.

దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు, అమెరికా సుంకాలను ప్రతిఘటించాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ సుంకాల పెంపు వలన రాష్ట్రంలో ఆక్వా, ఆభరణాలు, ఆటోమొబైల్స్ తయారీ రంగాలపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. లక్షలమంది ఉపాధి కోల్పోతున్న దుస్థితి నెలకొందన్నారు. హెచ్1బీ వీసాలపై విధించిన ఆంక్షలు సైతం మరింత భయపెట్టేలా ఉన్నాయని, ఉన్నత చదువుల అనంతరం ఉపాధి కోసం అమెరికా వెళ్లాలనుకునే వారికి ఇవి తీవ్ర ఆటంకంగా మారాయన్నారు.


## నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- అర్జీలపై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100ను సంప్రదించగలరు.
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 06న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

## ఈతకు వెళ్లి ఇద్దరి యువకులు మృతి



**సంబేపల్లి, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** అన్నమయ్య జిల్లాలో సంబేపల్లి చెరువులో ఆదివారం విషాదకర ఘటన చోటు చేసు కుంది. నియోజకవర్గంలోని సంబేపల్లి వద్ద చెరువుకు ఆదివారం ఈతకు వెళ్లిన ఇద్దరు యువకులు నీట మునిగి మృత్యువాత పడ్డారు. మృతుల్లో ఒకరు మదనపల్లె అమ్మచెరువు మిట్టకు చెందిన ఓ ముస్లిం యువకుడు, సంబేపల్లెకు చెందిన అతని బంధువుల యువకుడు చెరువులో ఈత ఆడుతూ ఇద్దరూ మృతి చెందారు. మృతి చెందిన యువకుల వివరాలను సంబేపల్లి పోలీసులు వెల్లడించాల్సి ఉంది. సంబేపల్లి, మదనపల్లె మండలాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి

## మండల వ్యాప్తంగా యురియా సిద్ధం

- చెన్నూరు వ్యవసాయ అధికారి శ్రీదేవి






**చెన్నూరు, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** చెన్నూరు మండలంలో 45 టన్నుల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉన్నది అని రైతులకు మండల వ్యవసాయ అధికారి. శీదేవి తెలిపారు. సోమవారం రామన పల్లి మరియు రాచినాయపల్లి రైతులకు రామనపల్లి రైతు సేవ కేంద్రం ద్వారా పంపిణి చేయబడు తుంది అన్నరు. అదేవిధంగా మన గ్రోమోర్ సెంటర్, చెన్నూరు ద్వారా కూడా సోమవారం యూరియా పంపిణీ చేయబడుతుంది అన్నరు. ఖరీఫ్ సీజన్లో వేసిన పంటకి అవసరం ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం మరియు ఆధార్ నెంబర్ తో రావాలని కోరారు.

## మంత్రి రాంప్రసాద్ రెడ్డిపై అసత్య ఆరోపణలు

- చేసిన వారిని వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- రాయచోటి టిడిపి పట్టణ అధ్యక్షులు బోనముల ఖాదర్ వలీ




**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 5 :** రాయచోటి టీడీపీ పట్టణ అధ్యక్షులు బోనుమల ఖాదర్ వలి మరియు టీడీపీ నాయకులు శనివారం ఫేస్బుక్ అనే సామాజిక మాధ్యమంలో గుర్తు తెలియని వ్యక్తి మా నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై అసత్యమైన, తప్పుడు ఆరోపణలు చేస్తూ ఒక పోస్ట్ పెట్టడం జరిగింది. ఈ పోస్టో మద్యం కల్తీ కేసుతో ఆయనను అనుసంధానిస్తూ తప్పుడు వీడియోలను కూడా ప్రచారం చేయడం జరిగింది. ఈ వ్యవహారంపై సదరు వ్యక్తులపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరియు సోషల్ మీడియాలో నిరాధారమైన ప్రచారాలను నియంత్రించాలని రాయచోటి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్యార్డ్ చెర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్ కొట్టె చలపతి ఖాదర్ బాషా హాస్పిటల్ చెర్మన్ సుగావాసి పాలకొండరాయుడు మొహమ్మద్. మస్తాన్ %వ్షి% మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# క్రికెటర్‌గా మారిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**ఆర్డీటీలో జర్నలిస్టుల క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే - జర్నలిస్టుల స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో పోటీలు**

**సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉంది.. దగ్గుపాటి - వారికి మా సహకారం ఎప్పటికీ ఉంటుందన్న ఎమ్మెల్యే**






**అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** సమాజంలో జర్నలిస్టు పాత్ర ఎంతో కీలకమని వారికి మా సహకారం ఎప్పటికీ ఉంటుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆర్టీటీ మైదానంలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మంత్రి సత్యకుమార్, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్‌తో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం మంత్రితో పాటు ఎమ్మెల్యేలు కాసేపు సరదాగా క్రికెట్ ఆడారు. ఎమ్మెల్యే దగ్గుపాటి బ్యాటింగ్ చేస్తూ ఫోర్ కొట్టి అందర్నీ ఆకర్షించారు. బౌలింగ్ కూడా చేస్తూ.. ఉత్సాహంగా కనిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం.. అందునా జర్నలిస్టుల పోటీలు జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. సమాజం కోసం ఎలాంటి స్వార్థం లేకుండా పనిచేసేవారు జర్నలిస్టులని వారికి నిత్యం అనేక ఒత్తిళ్లు ఉంటాయన్నారు. ఇలాంటి వారికి క్రీడా పోటీలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్నిఆయన అభినందించారు.

# ముదివేడు పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ తనిఖీలు






**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదివారం మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ముదివేడు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు సూచనలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, సీడి ఫైళ్లు, జజుచీూ ఎంట్రీలు సమయాను కూలంగా అప్‌డేట్ చేయాలని ఆదేశాలు. ా+=ా ద్వారా వచ్చే పిటిషన్లు త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా స్పష్టం. స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచినందుకు సిబ్బందిని అభినందించారు. స్టేషన్ భూమిని సర్వే చేయించి చుట్టూ కంచె వేయాలని ఆదేశం. స్టేషన్ ముందర ఉన్న ఖాళీ స్థలాన్ని పెట్రోల్ బంక్ ఏర్పాటు కొరకు ఎస్పీ గారు పరిశీలించారు. సిబ్బందితో వన్-టు-వన్ ఇంటరాక్షన్ చేసి, వారి ఆరోగ్యం, కుటుంబ పరిస్థితులు తెలుసుకున్నారు. విధుల్లో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. రాబోయే పంచాయతీ ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో విజిబుల్ పోలీసింగ్ పెంచాలని ఆదేశం. ట్రబుల్ మాంగర్లు గుర్తించి మండల రెవెన్యూ కార్యాలయంలో బైండోవర్ చేయాలని సూచించారు. ప్రతి మంగళవారం రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ తప్పనిసరిగా నిర్వహించాలి. డయల్ 112 ఫోన్ కాల్స్ ఆలస్యం లేకుండా వెంటనే అటెండ్ చేయాలని ఆదేశించారు. రాత్రివేళల్లో గస్తీ పెంచి విజిబుల్ పోలీసింగ్ ఖచ్చితంగా ఉండాలని స్పష్టం. మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదని, బెల్ట్ షాపులు ఎక్కడా లేకూడదని స్పష్టమైన ఆదేశం. ముదివేడు పరిధిలో రోడ్డు ప్రమాదాలు అధికంగా నమోదవుతున్నందున డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, ఓపెన్ డ్రింకింగ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం. మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు త్వరగా దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ వేయాలని ఆదేశించారు.

**అంగళ్లు చుట్టుపక్కల సీసీ కెమెరాలు**

అంగళ్లు చుట్టుపక్కల సీసీ కెమెరాలు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆదేశం. ముదివేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని హాస్టల్స్‌లో తనిఖీలు చేయాలని సూచించారు. స్టేషన్ పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శిశు గృహంలో శిశువు మృతిపై విచారణ






**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** శిశు సంక్షేమ శాఖకు అనుబంధంగా ఉన్నటువంటి అనంతపురం నగరంలోని శిశు గృహములో ఈనెల రెండవ తేదీన శిశువు మృతి చెందడం కేవలం సిబ్బంది నిర్లక్ష్యం వల్ల జరిగిందని వివిధ ప్రసార మధ్యమాలలో రావడంతో జిల్లా కలెక్టర్ గారు సమగ్ర విచారణకు త్రీమెన్ కమిటీగా జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఈబి.దేవిని, ఐసీడీఎస్ పిడి నాగమణిని ప్రభుత్వ ఆసుపత్రి చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.రవికుమార్ ను నియమించి విచారణకు ఆదేశించడంతో వీరు శిశు గృహం నందు విచారణ చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న మేనేజర్ దీప్తిని, సోషియల్ వర్కర్ లక్ష్మీదేవిని, ఆయాలను, ఏయన్ఎంను, అలాగే శిశు గృహము కో ఆర్డినేటర్ శ్రీదేవిని విడివిడిగా విచారణ చేపట్టడం జరిగింది. ఈ విచారణ అనంతరం సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్ గారికి పంపడం జరుగుతుందని విచారణ అధికారులు తెలిపారు.

## అనంతపురం శిశుగృహ పసికందు మృతి బాధాకరం

- ఈ ఘటనపై త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసాం
- నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు : జిల్లా కలెక్టర్



**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, అక్టోబర్ 5 :** అనంతపురం శిశుగృహ పసికందు మృతి బాధాకరమని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. ఈ ఘటనపై త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసామన్నారు. కమిటీలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఐసిడిఎస్ పిడి నాగమణి, జిజిహెచ్ పీడియాట్రిక్ హెచ్ఓడి సభ్యులుగా త్రీమెన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వెంటనే త్రీమెన్ కమిటీ విచారణ చేసి సమగ్ర నివేదిక అందజేయాలని ఆదేశించామన్నారు. త్రీమెన్ కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యులపై తప్పక చర్యలు ఉంటాయన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్ష చేయడం జరుగుతోంది.



## వయోవృద్ధుల దర్శనంపై పుకార్లను నమ్మవద్దు

- భక్తులకు టీటీడీ మరో మారు విజ్ఞప్తి

**తిరుపతి, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** వయోవృద్ధుల దర్శనానికి సంబంధించి తప్పుదోవ పట్టించే కొన్ని వార్తలు సోషల్ మీడియాలో గత కొంతకాలంగా చక్కర్లు కొడుతున్నాయి. ఇవి పూర్తిగా అవాస్తవం. వాస్తవం ఏమిటంటే, ప్రతిరోజు 1000 మంది వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం టిటిడి మూడు నెలల ముందుగానే ఆన్‌లైన్ కోటాను విడుదల చేస్తోంది. టికెట్ పొందిన వ్యక్తికి రూ.50/- ఒక లడ్డూ ఉచితంగా లభిస్తుంది. తిరుమలలోని తిరుమల నంబి ఆలయానికి ఆనుకుని ఉన్న సీనియర్ సిటిజన్/పిహెచ్‌సి లైన్ ద్వారా ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటలకు శ్రీవారి దర్శనానికి అనుమతి స్తారు. కావున సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న ఇలాంటి తప్పుడు వార్తలు లేదా వదంతులను నమ్మ వద్దని టీటీడీ భక్తులకు మరోమారు విజ్ఞప్తి చేస్తున్నది. భక్తులు సరైన సమాచారానికి టీటీడీ అధికారిక వెబ్‌సైట్ www.tirumala.org, https://ttdevastanams.ap.inను మాత్రమే సంప్రదించగలరు.

# అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**భావి భారతానికి పునాది ఉపాధ్యాయులే - మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి**

**ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచే ధోరణి తగదు - ఎస్‌టియు స్టేట్ జనరల్ సెక్రెటరీ మల్లు రఘునాథరెడ్డి**





**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** సుదీర్ఘ కాలం పాటు ఉపాధ్యాయులుగా విద్యారంగానికి సేవలందించిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి,ఎస్టీయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. రాయచోటిలోని డైట్ నందు ఆదివారం ఉదయం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన, ఇటీవల పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల ఆత్మీయ అభినందన సన్మానసభను ఎస్ టి యు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు ఏ శివారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కత్తి నరసింహారెడ్డి, మల్లు రఘునాథరెడ్డి మాట్లాడుతూ భావి భారతావనికి ఉత్తమ పౌరులను అందించే ఉపాధ్యాయులు దీపపు స్తంభాలాంటి వారన్నారు. అటువంటి ఉపాధ్యాయ వృత్తి మిగిలిన అన్ని వృత్తుల కంటే ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా అవార్డులు పొందిన ఉపాధ్యాయులందరూ వారు పనిచేసే పాఠశాలలలో మరింత కష్టపడి పనిచేసి, ఆ పాఠశాలల యందలి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన వారేనన్నారు. అటువంటి ఉపాధ్యాయులను పదవి విరమణ చెందిన తరువాత సగవురవంగా ఇంటికి సాగనంపవలసిన బాధ్యత ప్రభుత్వాలదేనన్నారు. కానీ నేటి ప్రభుత్వాలు పదవీ విరమణ చెందిన ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను సంవత్సరాల తరబడి చెల్లించకుండా పెండింగులో పెట్టడం అన్యాయమన్నారు. అనేక రకాల బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి పెంచడమే కాకుండా, ఆర్థికపరమైన అంశాలను పరిష్కరించకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సమంజసం కాదన్నారు.

**65 మంది ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

తదనంతరం రాయచోటి రీజన్లో పదవీ విరమణ చెందిన, జాతీయ రాష్ట్ర అవార్డు పొందిన దాదాపు 65 మంది ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. వారు చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కే సుబ్రహ్మణ్యం, ఉప విద్యాశాఖ అధికారి నాగయ్య, డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి , డీసీఈబీ సెక్రటరీ నాగముని రెడ్డి , హెచ్ఎమ్స్ అసోసియేషన్ నాయకులు రామకృష్ణ, సంఘ రాష్ట్ర అసోసియేటెడ్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలగంగారెడ్డి, కడియాల మురళి, ఆదినారాయణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, సీనియర్ నాయకులు వై రవీంద్రనాథ్ రెడ్డి, వివిధ మండలాల మండల విద్యాశాఖ అధికారులు, ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ బి మురళి కుమార్, జిల్లా మైనారిటీ కన్వీనర్ భాష, రీజినల్ కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, ఎస్ టి యు సంఘ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

- అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు
- జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** ఈ నెల 6న సోమవారం ఉదయం శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు,అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా "%ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ%" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసు కోవచ్చున్నారు, అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హెూంగార్డ్ ఆత్మహత్యాయత్నం

- ఇద్దరు వేధిస్తున్నారని, సెల్ఫీ వీడియోతో ఆత్మహత్యాయత్నం
- హుటాహుటిన వైద్య చికిత్సలకు తరలించిన సీఐ బోయ శేఖర్



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** గోరంట్ల పోలీస్ స్టేషన్లో లేడీ హెూంగార్డుగా పనిచేస్తున్న ప్రియాంక తనను ఇద్దరు డ్రైవర్లు వేధిస్తున్నారని తనకు బ్రతకాలని లేదని సెల్ఫీ వీడియోలో కూల్ డ్రింక్ బాటిల్‌లో రసాయనం కలుపుకొని తాగుతూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది, సెల్ఫీ వీడియో వైరల్ కావడంతో సీఐ బోయ శేఖర్ హుటాహుటిన గోరింటాకు పరిధిలోని ఎముకల గుట్లపల్లి సమీపంలోని ఒక చెట్టు కింద పడి వుండగా సీఐ బోయ శేఖర్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని హెూమ్ గార్డును గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయించి, మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు, అయితే ఈ సంఘటనపై సీఐ బోయ శేఖర్‌ను వివరణ కోరగా తనకు ఫిర్యాదు అందలేదని, హెూమ్ గార్డు వేధింపులతో ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన గత నెల 16 వ తేదీన ఒక వీడియో ద్వారా బయటకు వచ్చిందని, అలాగే బాడుగ చెల్లించలేనని నన్ను కోరగా పోలీస్ క్వార్టర్స్‌లో ఒక ఇంటిని కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అయితే రాత్రి వేళ కొత్త వ్యక్తులు వస్తున్నారని నాకు ఇతర సిబ్బంది ఫిర్యాదు మేరకు బయట ఇంటిని చూసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు.



## ఒకే కాలనీకి ఐదు పేర్లు

**మెదక్, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని ఒక చిన్న కాలనీ కులాల కుమ్ములాటలతో వార్తల్లో నిలిచింది. మొదట వినాయక నగర్‌గా ఐక్యంగా ఉన్న కాలనీ, ఆ తర్వాత కులాల ఆధిపత్యంతో విడిపోయింది. కేవలం 25 ఇళ్లు ఉన్న ఆ కాలనీ ఇప్పుడు రెడ్డి, ఆర్యవైశ్య, యాదవ, ముదిరాజ్, విశ్వకర్మ ఎన్‌క్లేవ్‌లుగా పలు పేర్లతో దర్శనమిస్తోంది. ఈ కుల పిచ్చి ఎక్కడికి పోతుందో అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలో ఉన్న ముట్రాజ్‌పల్లి రోడ్డు పక్కన ఉన్న కాలనీ వింత ఘటనతో వార్తల్లో నిలిచింది. కేవలం 25 ఇళ్లు ఉన్న ఒక చిన్న కాలనీ ఆరు పేర్లతో దర్శనమిస్తోంది. కాలనీ ఏర్పడిన కొత్తలో అందరూ కలిసికట్టుగా 'వినాయక నగర్' అని పేరు పెట్టుకున్నారు. మొదట అందరిలో ఐకమత్యం వెల్లివిరిసింది. కానీ.. కాలం గడిచేకొద్దీ లోపల దాగి ఉన్న కుల పిచ్చి మెల్లమెల్లగా బయటపడింది. ఆ కాలనీలో 70 శాతం మంది ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో ఆ అహంకారంతో వారు కాలనీ ప్రవేశ ద్వారం వద్ద తమ కులం పేరుతో ఒక బోర్డు పెట్టారు.దీంతో మిగిలిన 30శాతం కుటుంబాలకు చెందినవారు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఏంటండీ ఇది.. మేము కూడా ఇక్కడే ఉంటున్నాం కదా? మాకు కూడా ఇళ్లు ఉన్నాయి. మీరు మీ కులం పేరుతో మాత్రమే బోర్డు పెడితే ఎలా..? మాకు కులం పేరు ఉంది కదా..?' అంటూ నిలదీశారు. అయితే.. మెజారిటీ కుటుంబాలు తమ పంతం వదలలేదు. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ఐక్యమత్యం మాయమైంది.ఇక ఆ తర్వాత ఎవరికి వారుగా కులాల పేర్లతో బోర్డులు పెట్టడం మొదలుపెట్టారు. ఒక పక్క 'వినాయక నగర్' అని పాత బోర్డు ఉండగానే.. దాని పక్కనే కొత్త బోర్డులు వెలిశాయి. రెడ్డి ఎన్‌క్లేవ్, ఆర్యవైశ్య ఎన్‌క్లేవ్, యాదవ్స్ ఎన్‌క్లేవ్, ముదిరాజ్ ఎన్‌క్లేవ్, విశ్వకర్మ ఎన్‌క్లేవ్ ఇలా ఐదు కులాల పేర్లతో ఐదు కొత్త బోర్డులు పెట్టారు. కేవలం 25 ఇళ్లు ఉన్న కాలనీకి ఇప్పుడు ఐదు పేర్లు. ఈ ఘటన గజ్వేల్‌లో ఒక వింత అయిపోయింది. 'ఈ కాలనీకి వెళ్లాలంటే ఏ అడ్రస్ చెప్పాలి?' అని చర్చించుకుంటున్నారు. మీ కులాన్ని బట్టి ఏదో ఒక వైపునకు వెళ్లండి అని సమాధానం వస్తున్నట్లు స్థానికులు వ్యంగ్యంగా చెబుతున్నారు.ఈ సంఘటనను చూసిన కొందరు 'ఈ కుల పిచ్చి ఫీక్స్‌లో ఉంది. ఎక్కడ చూసినా, ఏ పనిలో చూసినా కులాల ప్రస్తావన వస్తోంది. ఇళ్ల పేర్లను కూడా వదలడం లేదు' అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చిన్న కాలనీలో జరిగిన ఈ సంఘటన కులాల మధ్య ఉన్న విభేదాలను, కులగజ్జి ఎంత లోతుగా పాతుకుపోయిందో మరోసారి నిరూపించింది

## అన్ని మతాలు ఒక్కటే : ఎస్పీ

- మత సామరస్యానికి ప్రతీకగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్
- జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా గ్యార్మీ వేడుకలు



**అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** మత సామరస్యానికి ప్రతీకగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నిలుస్తుందని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. ఆదివారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని మహబూబ్ సుబహాని దర్గాలో ఘనంగా గ్యార్మీ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లకు సంబంధించిన ప్రార్థనా మందిరాలు ఇక్కడ ఉన్నాయని... ఆయా పర్వదినాలు జిల్లా పోలీసు శాఖ ఘనంగా నిర్వహిస్తుండటం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇక్కడ అన్ని మతాల వారు ఒక్కటేననే భావనతో ఉంటున్నా రన్నారు. అందరూ కలిసి మెలసి నిమగ్నం కావడం, భోజనం చేయడం శుభ పరిణామమన్నారు. పోలీసు కుటుంబాలే కాకుండా నగర ప్రజలకు ఎస్పీ సహృదయంతో మంచి భోజనాలు ఏర్పాటు చేయడం ముదావహం. ఈకార్యక్రమంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి , ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, డీఎస్పీలు వెంకటేశులు, రవిబాబు, శ్రీనివాస్, పలువురు సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, ఆర్ ఎస్ ఐ జాఫర్ , గాండ్ల హరినాథ్, సరోజ, దర్గా కమిటీ సభ్యులు మసూద్ వలీ, షేక్షావలి, నాగరాజు, ఖాదర్ వలీ, లింగమయ్య, బాబా ఫక్రుద్దీన్, దౌలా, రహిమాన్, తదితరులు పాల్గొన్నారు.







## చీరతో పట్టేసే చేప పిల్లలకు భలే డిమాండ్!



**కాకినాడ, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** గోదావరి జిల్లాలో పులసకు ఉన్న క్రేజ్ ఎంటో అందరికీ తెలిసిన విషయమే.. కానీ ఇంచుమించు ఈ సీజన్‌లో అంతే క్రేజ్ ఉన్న గోదావరి వంటకం చీరమేను..చీరతో వేటాడే ఈ చేపపిల్లల టేస్ట్ గురించి మాంస ప్రియులు చాలా గొప్పగా చెబుతారు.. గోదావరిలో లభ్యమయ్యే ఈ చీరమేను రేటు కూడా అంతే స్థాయిలో కూడా ఉంటుంది.. ఎందుకంటే ఇది అరుదుగా దొరికే సీజనల్ చీరమేను కావడం దీనికి ప్రధాన కారణం కూడా.. పూర్వ కాలంలో శేరు, తవ్వ, సోల కింద కొలిచి అమ్మే ఈ చీరమేను ఇప్పుడు కిలోల లెక్కన అమ్మకాలు సాగిస్తున్నారు.. ఒక కిలో చీరమేను రూ.3000 నుంచి రూ.4000 వరకు విక్రయాలు జరుగుతుండగా పావుకిలో చొప్పున కూడా అమ్మకాలు చేస్తుంటారు స్థానికంగా ఉన్న మత్స్యకారులు.. తాజాగా చీరమేను సీజన్ కావడంతో పుదుచ్చేరీ యానం మార్కెట్‌లో చీరమేనును కొనేందుకు ఎగబడుతున్నారు నాన్ విజిటేరియన్స్...గోదావరిలో సెప్టెంబరు, అక్టోబర్, నవంబర్ మాసాల్లో చీరమేను అరుదుగా దొరుకుతుంది కాబట్టే దీనికి ఇంత ధర పలుకుతుందంటుంటారు చీరమేను గురించి తెలిసిన వారు.. గోదావరి ప్రవాహం ఓ వైపు, గోదావరిపై వీచే శీతల చల్లగాలులు మరోవైపు ఈ ప్రభావానికి దొందు జాతికి చెందిన చేపపిల్లలు సమూహంగా నీటి ఉపరితలంపై నురగలా తేలుతూ కదులుతుంటాయి.. నీటి అలల తాకిడికి నురగ కూడా తోడవ్వడంతో ఈసమూహాన్ని గుర్తించడం మత్స్యకారులకు చాలా తేలిక అవుతుంది.ఈ సమూహం కదలికను ముగ్గురు కలిసి చీరతో అడ్డుకుని పట్టుకుంటారు.. ఇది గట్టుపైకి తీసుకువచ్చి నీళ్లల్లో కడిగి బకెట్లలో ఉంచుతారు.. వలకు చిక్కని చిన్న చేపపిల్లలు కావడం, సమూహంగా కదలడంతో వలకు చిక్కవు గనుక ఈ చేపపిల్లలను చీరతో మాత్రమే పట్టుకునేందుకు వీలవుతుంది.. అందుకే వీటికి చీరమేను అనే పేరు వచ్చిందంటారు.. అయితే ఇప్పుడు సీడ్ నెట్ అందుబాటులో ఉండడంతో వీటితోనే చీరమేనును పట్టుకుంటున్నారు.గోదావరిలో అరుదుగా దొరికే ఈ సీజనల్ చీరమేను కోసం మాంస ప్రియులు ఎందుకు అంతగా ఎగబడతారు అంటే వీటితో చేసిన వంటకాలు అంత రుచిగా ఉంటాయని చెబుతుంటారు.. చీరమేను చింతకాయ పులుసు, చీరమేను మసాలా కూర, చీరమేనుతో కలిపి వేసిన గారెలు అబ్బో ఆ టేస్టే వేరే లెవెల్ అంటుంటారు గోదావరి ప్రజలు.. ప్రస్తుతం చీరమేను యానాం చేపలమార్కెట్‌లో దొరుకుతోంది.. ధవళేశ్వరం, అంతర్వేది, ఓడలరేవు ఇలా చాలా ప్రాంతాల్లో ఈ చీరమేను లభ్యం అవుతోంది.. కొంతమంది కిలోల లెక్కన విక్రయాలు చేస్తుండగా కొంత మంది కొలతల ప్రకారం అంటే శేరు, తవ్వ, సోల ప్రకారం కొలిచి అమ్ముతున్నారు. ఇక రోజూ జరిగే యానాం చేపల మార్కెట్‌లో నిర్వహించే వేలంపాటలో ఓ బకెట్ చీరమేను రూ.26 వేలు నుంచి రూ.28 వేలు వరకు ధర పలుకుతుండడం విశేషం.. ఇక్కడి నుంచి విదేశాలకు సైతం ప్యాక్‌చేయించుకుని తీసుకెళ్తున్నారు మాంస ప్రియులు..

# చేసేది కొంత.. దోచేది కొండంత..!

## గుత్తిలోని ఓ స్వచ్ఛంద సంస్థ దోపిడీ - సేవల ముసుగులో ప్రభుత్వ ధనం దొంగలపాలు

## సేవలు చేసింది శూన్యం... రూ.కోట్లు స్వాహా ..

## 'హాండ్స్' సంస్థపై అనేక ఆరోపణలు...నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ

## స్వాహా సొమ్మును రికవరీ చేయాలని కోరుతున్న ప్రజలు

**అనంతపురం బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** అనంతపురం జిల్లాలో గుత్తిలో 'హ్యాండ్స్' స్వచ్ఛంద సంస్థపై అనేక ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారని ప్రజలే విమర్శిస్తున్నారు. ముఖ్యంగా సేవల ముసుగులో ప్రభుత్వ ధనం దొంగలపాలవుతోంది. విదేశాల నుంచి, దేశం నుంచి వచ్చే చాలా నిధులు స్వాహాకు గురయ్యాయి. అక్కడ పని చేస్తున్న మహిళా ఉద్యోగుణులపై లైంగిక వేధింపులు జరిగాయి. ఈ విషయంపై గతంలో ఫిర్యాదు రావడంతో ఉన్నతాధికారులు కూడా విచారణ చేశారు. చేసిది కొంత...దోచేది కొండంత అన్న చందంగా మారింది ఆ స్వచ్ఛంధ సంస్థ పని తీరు. ఇక సమాచార హక్కు చట్టం కింద వివరణ అడిగినా ఉద్యేశ పూర్వకంగా కాలయాపన చేస్తున్నారు. ఉన్నతాధికారులనే బోల్తా కొట్టిస్తున్నారు. హాండ్స్ స్వచ్ఛంద సంస్థ నిబంధలకు విరుద్దంగా ఊరి బయట



నిర్మించారు. హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సేవల ముసుగులో కోట్ల రూపాయల దోపిడీ పాల్పడుతోందని ప్రజలు, రైతులు ఆరోపిస్తున్నారు. ప్రజలకు సేవలు చేస్తున్నట్టు నటిస్తూ కోట్లరూపాయలను స్వాహా చేస్తోంది. విదేశాల నుంచి నిధులు సేకరించడం, దాతల నుంచి విరాళాలు సేకరించడంతో పాటు ప్రభుత్వ శాఖలోని కొన్ని విభాగాలల్లో కూడా భాగస్వామ్యంగా ఉన్నాయి. ముఖ్యంగా రైతులకు చెట్ల పంపిణీ, విత్తనాల సేకరతో పాటు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సేవలు అందించడం అనేక రకాల అనేక కార్యక్రమాలు చేపడుతోంది. రైతులు, ప్రజలకు అందిన ప్రతి సేవల్లో కమీషన్లు దండుకున్నట్టు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో జరిగిన పనులు వేరు, కాగితాల్లో చూపే లెక్కలు వేరు. కనీసం సమాచార హక్కు చట్టం కింద ప్రభుత్వ నిధుల వ్యయాలు, ఇతర ఖర్చుల వివరాలు అడిగినా ఇవ్వడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో తెలుస్తోంది. గత పది సంవత్సరాల కాలంలో అందిన సేవల్లోను, నిధుల వ్యయం, ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల దుర్వినియోగం ఇలా ప్రతి ఒక్కదానిపై ఆడిటింగ్ చేపట్టి స్వాహాకు గురైన ప్రభుత్వ ధనాన్ని రికవరీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉద్రిక్తంగా మారిన సిపిఎం 'భూ పోరాటం'

- తిరుమల నగర్ వద్ద సర్వే ట్రైనింగ్ అకాడమీ భూముల ఆక్రమణకు పేదల యత్నం
- భారీ సంఖ్యలో అడ్డుకున్న పోలీసులు
- పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తాం:
- ఆక్రమణలు కూల్చి వేస్తాం:
- ఘటనా స్థలంలో ఆర్డీవో హామీ...






**తిరుపతి, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** చంద్రగిరి నియోజకవర్గం తిరుమల నగర్ పంచాయతీ పరిధిలోని 195/2 మరియు 195/4 సర్వే నంబర్లలోని సర్వే అకాడమీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని... తాము ఫిర్యాదు చేసినా ... నిలువరించడంలో అధికారులు విఫలమయ్యారని సిపిఎం నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో పేదలకు ఇళ్ల స్థలాలకై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల ఆక్రమణ కార్యక్రమానికి నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం నాటి ఉదయం బొమ్మల క్వార్టర్స్ వద్ద ఇళ్లస్థలాల ఆక్రమణకై ఉదయం 9 గంటల నుంచే పేదలు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రోన్ కెమెరాలు, హ్యూమన్ బాడీ కెమెరాలు వినియోగిస్తూ... పోలీసు వ్యాన్లతో పెద్ద సంఖ్యలో ఘటనాస్థలికి చేరుకున్నారు. సిపిఎం నేత కందారపు మురళి ఆధ్వర్యంలో పేదలు సిపిఎం జెండాలు చేతబట్టి పేదలకు న్యాయం చేయాలి, ఎమ్మెల్యే హామీ మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పెద్దపెట్టున నినాదాలు చేస్తూ ప్రదర్శనగా ఉదయం 10:30 గంటల సమయంలో సర్వే అకాడమీ భూముల వద్దకు చేరుకున్నారు. భారీ సంఖ్యలో ఉన్న పోలీసులు పేదలను భూముల్లో ప్రవేశించనీయకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. పోలీసులు తమను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ నడిరోడ్డుపై ప్రజలతో కలిసి సిపిఎం నేతలు బైఠాయించారు. ఈ సమయంలో జోరున వర్షం కురుస్తున్నా లెక్కచేయక నేతలు రోడ్డుపైనే కూర్చొని బైఠాయింపును కొనసాగించారు. వర్షం పెద్దది కావటంతో పోలీసులు ఇబ్బంది పడ్డారు. జనం వర్షంలో సైతం కదలకుండా కూర్చుని తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆక్రమణలను కూల్చివేయాలని పెద్ద పెట్టున నినాదాలు చేస్తూనే ఉన్నారు. ఈ సందర్భంగా పేదలను ఉద్దేశించి సిపిఎం నేత కందారపు మురళి ప్రసంగిస్తూ గత వైసిపి ప్రభుత్వం లో 2700 పట్టాలు పేదలకు ఇచ్చారని... స్థలం నేటికీ చూపలేదని ఆరోపించారు. పేదలను అడ్డం పెట్టుకొని అనేకమంది కోటానుకోట్ల రూపాయలు అక్రమంగా వసూలు చేశారని ఆనాటికి ఈనాటికి తేడా ఏమీ లేదని పేదలు ఇళ్లు లేక అవస్థలు పడుతూనే ఉన్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్నా... ఇచ్చిన హామీని అమలు చేయడంలో జాప్యం చేస్తుండటం సమర్థనీయం కాదని కందారపు మురళి అన్నారు. ఒకవైపు పేదలకు ఇళ్ల స్థలాలు కావాలని పోరాటం చేస్తుంటే మరోవైపున ప్రభుత్వ భూములను ఆక్రమణ చేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సిపిఎం ఆధ్వర్యంలో పేదలు భూపోరాటానికి సన్నద్ధం అయితే పోలీసులు భారీ సంఖ్యలో వచ్చారని డ్రోన్ కెమెరాలు, హ్యూమన్ బాడీ కెమెరాలు ధరించి వీడియో రికార్డింగ్ చేస్తున్నారని అన్నారు. నిన్నటిదాకా ప్రభుత్వానికి ఈ శ్రద్ధ ఎందుకు లేదో పేదలకు సమాధానం చెప్పాలని మురళి నిలదీశారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా... పదే పదే ఆక్రమణల గురించి మాట్లాడుతున్నా పోలీసులకు ఎందుకు వినపడలేదని ప్రశ్నించారు. అధికార పార్టీ ఆక్రమణలను అనధికారికంగా పోలీసులు సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. న్యాయం జరిగేంత వరకు కదిలేది లేదని జోరు వర్షంలో పోరాటాన్ని కొనసాగించారు.

**పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తాం...**
**ఆక్రమణలను అనుమతించం: ఆర్డీవో రామ్మోహన్**

సిపిఎం చేపట్టిన భూ పోరాట కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని రెవిన్యూ అధికారులు నేరుగా రావాలని పోలీసులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడంతో ఆర్డీవో రామ్మోహన్ ఘటనా స్థలానికి చేరుకొని సిపిఎం నేతలు, పేదలతో చర్చలు జరిపారు. బిటిఆర్ కాలనీలో ఉన్న అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని ఆర్డీవో రామ్మోహన్ ప్రకటించారు. అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని సర్వే అకాడమీ భూములను ఏర్పాటుకు తరలించి తిరుమల నగర్ ప్రాంతంలోనే పేదలకు స్థలాలు అందిస్తామనే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. అర్హులైన ప్రజలందరినీ 10వ తేదీన తన కార్యాలయానికి వచ్చి ఆర్జీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆక్రమణలకు పూనుకుంటే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని కఠినంగా శిక్షిస్తామని ఆక్రమణదారుల్లో అర్హులైన వారు ఉంటే తామే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఆక్రమణలక పూనుకుంటే జైలు పాలు కావాల్సి వస్తుందని ఆర్డీవో హెచ్చరించారు ప్రస్తుతం ఆక్రమణలను ఆపివేశామని నిర్మాణాలు నిలిపివేశామని సమగ్రమైన విచారణ జరిపిస్తామని ఆర్డీవో ప్రకటించారు. బి టి ఆర్ కాలనీలోని పేదలందరినీ సర్వే చేయిస్తానని అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని అత్యవసరమైన పేదలు ఇబ్బంది పడుతుంటే అలాంటివారికి తక్షణంగా కొందరికి ఇళ్లను కేటాయిస్తామని ఆర్డీవో రామ్మోహన్ హామీని ఇచ్చారు. ఆర్డీవో పేదలకు స్పష్టమైన హామీ ఇవ్వడంతో సిపిఎం నేతలు తమ పోరాటాన్ని విరమిస్తున్నామని ప్రకటించారు తన మాటను గౌరవించి పోరాటాన్ని విరమించిన సిపిఎం నేతలకు ప్రజలకు ఆర్డీవో రామ్మోహన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి సుబ్రమణ్యం నగర కార్యదర్శి కే. వేణుగోపాల్ సిపిఎం జిల్లా నేతలు ఎస్ జయచంద్ర, మాధవ్, సాయిలక్ష్మి, రవి, బుజ్జి లతోపాటు బి టి ఆర్ కాలనీ సిపిఎం నేతలు మునిరత్నం, మోదీ, చల్లా చిన వెంకటయ్య, శ్రీనివాసులు, బాదుల్లా తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# గూగుల్‌కు అడ్డంకులు..
# సీఎం సీరియస్



**విశాఖపట్టణం, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** విశాఖ నగర అభివృద్ధిపై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. అందులో భాగంగా దిగ్గజ ఐటి సంస్థలు విశాఖకు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ప్రధానంగా ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. ఏపీ ప్రభుత్వం భూమిని కేటాయించేందుకు కూడా సిద్ధపడింది. అయితే గూగుల్ సెంటర్ కు ఇవ్వనున్న భూమికి సంబంధించి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. భూసేకరణను వ్యతిరేకిస్తూ కొంతమంది కోర్టులో కేసులు వేశారు. అయితే రైతులకు తెలియకుండా తప్పుడు కేసులు వేసినట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో కూటమి ప్రభుత్వం కఠిన చర్యలకు దిశగా అడుగులు వేస్తోందిఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా చంద్రబాబునువిశాఖ కలెక్టర్ హరేందిర ప్రసాద్ విమానాశ్రయంలో కలిశారు. గూగుల్ డేటా సెంటర్ భూసేకరణ పురోగతి, ఆ ప్రాంత రైతుల అభిప్రాయాలను సీఎం చంద్రబాబుకు కలెక్టర్ వివరించారు. అయితే రైతుల ముసుగులో కొంతమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కేసులు వేసినట్లు చంద్రబాబు తెలుసుకున్నారు. ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు ఆటంకాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతులకు సంబంధం లేకుండానే వారి పేర్లతో కేసులు వేయడం.. అందులో చనిపోయిన ఓ రైతు పేరు ఉండడం పై తీవ్రంగా పరిగణించాలని చంద్రబాబు ఆదేశించారు.మరోవైపు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావునిర్వాసితుల తరుపున కొన్ని అంశాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు ఉద్యోగాలు, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్, ఇంటి నిర్మాణానికి మూడు సెంట్లు స్థలం డిమాండ్ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లారు గంటా శ్రీనివాసరావు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. భూసేకరణకు సంబంధించి ఒకసారి పరిహారం ప్రకటించిన తర్వాత.. దాన్ని పెంచడం ఎక్కడ జరగదని.. ఇక్కడ రైతుల విజ్ఞప్తిని తప్పకుండా పరిగణలోకి తీసుకుందామని సీఎం హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే రైతుల ముసుగులో వైసీపీ నేతలు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అడ్డుకుంటున్న విషయంపై మాత్రం చంద్రబాబు సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. మరి వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

## తెలంగాణలో అక్రమ మద్యంపై ఎక్సైజ్ శాఖ నిఘా

**హైదరాబాద్, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది.సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 9 నుండి నామినేషన్లు స్వీకరిస్తారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. అక్రమ మద్యం రవాణాను అడ్డుకునేందుకు తెలంగాణ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అప్రమత్తమైంది. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం రాకుండా ప్రత్యేక నిఘాపెట్టింది. మద్యం దుకాణదారులకు నియమావళిపై అవగాహనకల్పిస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. తెలంగా ణలో స్థానిక సంస్థల ఎన్నికల నగరా మోగింది. మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ రెడీ అయ్యింది. ఈ నెల అనగా అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని ఎన్నికల సంఘం తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నగదు, మద్యం రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు, అబ్కారీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఎక్కడికక్కడ ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబ్కారీ శాఖ కీలక ప్రకటన చేసింది..తెలంగాణలో సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో అబ్కారీ శాఖ అలర్ట్ అయ్యింది. రాష్ట్రంలో అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలు రచిస్తున్నారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల నుండి తెలంగాణలో అక్రమంగా మద్యం ప్రవేశించకుండా చూడటం కోసం సరిహద్దుల్లో ఉన్న అన్ని తపాలా, పోలీస్, ఎక్సైజ్ స్టేషన్లను అలర్ట్ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 34 ఎక్సైజ్ జిల్లాల పరిధిలోని.. 139 పోలీస్ స్టేషన్లలో గుడుంబా తయారీ, అమ్మకం, సరఫరా మీద ప్రత్యేక నిఘా పెట్టారు. దీంతో పాటుగా ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ కు నల్లబెల్లం మద్యం, ఇతర అక్రమ మద్యం రాకుండా తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి అక్రమ మద్యం రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నారుఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో.. అబ్కారీ శాఖ అధికారులు.. మద్యం దుకాణదారులను అలర్ట్ చేస్తున్నారు. అక్రమ మద్యం అమ్మకం వల్ల తలెత్తే సమస్యలు, ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పిస్తున్నారు. నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం మాత్రమే దుకాణాలను తాత్కాలికంగా మూసి వేస్తామని హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తెలంగాణలోని మొత్తం 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎలక్షన్ జరగనుంది. అక్టోబర్ 9న నామినేషన్ల ప్రక్రియతో మొదలయ్యే ఎన్నికల సమరం.. నవంబర్ 11వ తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు ప్రక్రియతో ముగియనుంది. సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి.

# రేవంత్ పై ప్రశాంత్ కిషోర్ అక్కసు ఎందుకు?

**హైదరాబాద్, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తే ఒక అర్థం ఉంది. కేటీఆర్ విమర్శలు చేస్తే దానికో పరమార్థం ఉంది. హరీష్ రావు ఆరోపణలు చేస్తే దాని వెనుక ఒక కారణం ఉంది. కానీ రేవంత్ మీద ప్రశాంత్ కిషోర్ ఆరోపణలు చేయడం.. తీవ్రస్థాయిలో మండిపడడం.. అన్నిటికంటే మించి ఓడిస్తానని శపదాలు చేయడం నిజంగా తెలంగాణ, బీహార్ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తున్నాయి.బీహార్ లో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ కిషోర్ జన్ సూరజ్ అనే పార్టీని ఏర్పాటు చేశారు. ఆ పార్టీ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ తనకు మాత్రమే సాధ్యమైన రాజకీయ వ్యూహాలను అమలు చేస్తున్నారు. యూట్యూబ్ ఛానల్స్ కు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. దీనికి తోడు జాతీయ న్యూస్ చానల్స్ లో ముఖాముఖిలలో పాల్గొంటున్నారు. తాజాగా ఓ జాతీయ న్యూస్ ఛానల్ నిర్వహించిన ముఖాముఖిలో ప్రశాంత్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై ఆయన మాట్లాడారు.బీహార్ రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికల్లో జన్ సూరజ్ పార్టీ పోటీ చేస్తోంది. మేము ఈ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించబోతున్నాం. అధికార పార్టీ మీద.. ప్రతిపక్ష పార్టీ మీద బీహార్ ప్రజలు తీవ్ర అగ్రహంతో ఉన్నారు. అటువంటి వారికి మా పార్టీ ఒక ప్రత్యామ్నాయంగా ఉంది. కచ్చితంగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం. బీహార్ రాష్ట్రంపై ఉన్న వలస అనే ముద్రను చెరిపి వేస్తాం. మా వంతు అభివృద్ధిని చేసి చూపిస్తామని" ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు..ఇంటర్వ్యూ మధ్యలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ప్రస్తావన వచ్చినప్పుడు ప్రశాంత్ కిషోర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు." బీహార్ ప్రజలను రేవంత్ కించపరిచి మాట్లాడారు. తెలంగాణ డిఎన్ఏ, బీహార్ రాష్ట్ర డిఎన్ఏ గురించి చాలా దారుణమైన వ్యాఖ్యలు చేశారు. అటువంటి వ్యక్తిని కచ్చితంగా ఓడించాలి. ఆయనను ఓడించడానికి నేను కచ్చితంగా తెలంగాణ వెళ్తాను. ఈ విషయంలో రాహుల్ గాంధీ అడ్డుపడినా ఒప్పుకోను. చివరికి నరేంద్ర మోడీ చెప్పినప్పటికీ వెనుకాడను. బీహార్ ప్రజల



అస్తిత్వాన్ని దెబ్బ కొట్టే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి పై ఖచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటానని" ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు. ప్రశాంత్ కిషోర్ మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియోలను గులాబీ అనుకూల సోషల్ మీడియా గ్రూపులు విపరీతంగా సర్కులేట్ చేస్తున్నాయి. గతంలో ప్రశాంత్ కిషోర్ గులాబీ పార్టీకి పనిచేశారు. ఆ సమయంలో ఆయన ఇచ్చిన సలహాలను గులాబీ పార్టీ పట్టించుకోలేదు. పైగా మల్లన్న సాగర్, ఇతర ప్రాజెక్టులను ప్రశాంత్ కిషోర్ సందర్శించడం అప్పట్లో చర్చకు దారి తీసింది.

# ఆలయంలోకి రావొద్దు!

## దళితులపై ఘోర వివక్ష



- దొరవారిసత్రం మండలంలో అప్రతిహత అంటరానితనం
- పూజారి గుడికి తాళం వేసి పారిపోయాడు!
- రాజ్యాంగ హక్కులు ఉల్లంఘనపై దళితుల ఆవేదన
- దొరవారిసత్రం పాళెంపాడు గ్రామంలో సామాజిక కల్లోలం
- ఆధునిక యుగంలోనూ అంటరానితనానికి నిదర్శనం!
- రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన పూజారి!



**దొరవారిసత్రం, సూర్య వాస్తవం, అక్టోబర్ 5 :** దేశం చంద్రుడిని, సూర్యుడిని జయించే దిశగా ముందుకు సాగుతున్నా ం కొందరి మనసులు మాత్రం మధ్యయుగాల చీకటిలోనే చిక్కుకున్నాయి. అలాంటి ఘోర సంఘటన శనివారం దొరవారిసత్రం మండలం పాళెంపాడు గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటన రాజ్యాంగం ఇచ్చిన సమాన హక్కులను అవమానపరచడమే కాకుండా, మానవతకు మచ్చగా నిలిచింది. గ్రామంలోని కోరిందమ్మ గ్రామదేవత ఆలయంలో ఆదివారం దళితులు భక్తిపూర్వకంగా పొంగళ్లు సమర్పించేందుకు వచ్చారు. కానీ వారిని ఆలయ తలుపుల దగ్గరే ఆపేశారు. పూజారి స్వయంగా "దళితులకు ఆలయంలోకి ప్రవేశం లేదు" అంటూ గుడి తలుపులు మూసి తాళం వేసి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. భక్తి స్థానంలో వివక్ష రాజ్యమేలిన ఈ ఘటనతో గ్రామమంతా ఉలిక్కిపడింది. దళితులు ఆవేదనతో ఆలయ ద్వారం ఎదుట కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. "దేవుడి ముందే జాతి అడ్డంకా?" అంటూ కన్నీరు పెట్టుకున్నారు. "మేము కూడా ఈ నేల పిల్లలమే, దేవుడిపై మనకూ సమాన హక్కు ఉంది" అంటూ నినాదాలు చేశారు. "తాళం వేసి వెళ్లిపోయిన పూజారి మానవత్వానికి తాళం వేసినట్టే!" దళితులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఆలయంలో పూజలు అందించే వ్యక్తి ఇలా వివక్ష చూపడం భక్తిని కాదు, అహంకారాన్ని చూపిస్తుంది" అని గ్రామ ప్రజలు అన్నారు. పాలెంపాడు గ్రామంలోని అగ్రకులస్తుల ఒత్తిడికి లోనై పూజారి ఇలా ప్రవర్తించాడని దళితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. దళిత సంఘాల నేతలు మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంఘటన కాదు, సమాజంలో దాగి ఉన్న అంటరానితనం యొక్క అసలు ముఖం ఇది. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఇలా తుంగలో తొక్కడం అసహ్యం!" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజ్యాంగ హక్కులు ఉల్లంఘనపై చర్యల కోసం డిమాండ్. దళిత నాయకులు ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. "రాజ్యాంగం ఇచ్చిన సమాన హక్కులు కాగితాల మీదే మిగిలిపోవాలా? ఇంకా దళితులు దేవాలయాల్లోకి వెళ్లరాదా?" అని ప్రశ్నించారు. అధికారులు వెంటనే దర్యాప్తు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

> **గ్రామ ప్రజల స్వరం**
> **"ఇప్పటికీ ఇలాంటి ఘటనలు జరగడం సిగ్గుచేటు. దేవుడు అందరివాడు ఎవరికీ తాళం వేసే హక్కు ఎవరికీ లేదు."**

**ఆధునిక యుగంలోనూ అంటరానితనం చాపకింద నీరులా!**

దేశం అభివృద్ధి, విజ్ఞానం, సాంకేతికత వైపు దూసుకుపోతున్నప్పటికీ, సమాజం లోతుల్లో అంటరానితనం అనే కర్కోటకం ఇంకా జీవిస్తుంది. ఇలాంటి సంఘటనలు సామాజిక సమానత్వానికి ముప్పుగా మారుతున్నాయని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. "గుడికి తాళం వేసినా... దళితుల భక్తిని తాళం వేయలేరు!" ఈ సంఘటన పాళెంపాడు గ్రామంలో చర్చనీయాంశమైంది. గ్రామంలోని యువత, సామాజిక సంఘాలు దళితులకు న్యాయం చేయాలని, సమానత్వం కోసం పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సిద్ధమవుతున్నాయి.

# అరకు పర్యాటకులకు కారివాన్

**విశాఖపట్టణం, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** విశాఖపట్నం పర్యాటక రంగానికి కొత్త ఆకర్షణగా 'కారవాన్' వాహనం వచ్చింది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో ప్రారంభించగా.. విశాఖపట్నానికి వాహనం చేరింది. విశాఖపట్నానికి చెందిన శివాజీ అనే వ్యాపారవేత్త రూ.1.4 కోట్లతో ఈ వాహనాన్ని సమకూర్చారు. ంఖుఆఅతో ఒప్పందం చేసుకున్న తర్వాత దీనిని నడుపుతారు. త్వరలో టూర్ ప్యాకేజీ వివరాలు ప్రకటిస్తారు. ంఖుఆఅ ఒప్పందంతో ఇది అరకులోయ, పాడేరు, లంబసింగి వంటి పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులను తీసుకెళు ్ంది.ఆంధ్రప్రదేశ్ టూరిజం ఈ కారవాన్ టూరిజంతో ఒక కొత్త మైలురాయిని చేరుకుంది. పీపీపీ పద్ధతిలో క్యారివ్యాన్ టూరిజంను ప్రారంభించింది. విలాసవంతమైన పర్యాటకాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. విశాఖపట్నం నుండి పర్యాటక ప్రాంతాలకు వెళ్ళడానికి ఒక ప్రత్యేక కారవాన్ సిద్ధం చేశారు. ఈ కారవాన్ సౌకర్యంపై ప్రకృతి ప్రేమికులు



చాలా సంతోషంగా ఉన్నారు. ఈ కారవాన్‌లో స్టార్ హోటల్ రేంజ్ సౌకర్యాలతో వివిధ ప్రదేశాలను చూసేందుకు వీలుగా ఉంటుంది. రాష్ట్ర పర్యాటక రంగానికి ఒక మంచి ప్రోత్సాహకమని చెబుతున్నారు.అయితే ఇప్పటికే వీకెండ్‌లో చిన్న, చిన్న కారవాన్లలో వెళ్లడానికి ప్రయాణికులు ఆసక్తి చూపుతున్నారు. అరకు, పాడేరు, లంబసింగి, వంజంగి, అనంతగిరి, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలకు వెళ్తున్నారు. శనివారం ఉదయం బయల్దేరి, ఆదివారం రాత్రికి తిరిగి వస్తున్నారు. ఐదు నుంచి పది మందికి సరిపడేలా, ఏడు సీట్ల కార్లు, 12 సీట్ల వ్యాన్లను కారవాన్లుగా మార్చుతున్నారు. వీటిలో నిద్రపోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి సోఫాలు, కుర్చీలు ఉంటాయి. కొన్ని చోట్ల మనమే డ్రైవింగ్ చేసుకునే అవకాశం కూడా ఉంది. కుటుంబంతో కలిసి వెళ్లడానికి చాలా మంది ఇష్టపడుతున్నారు. పర్యటనకు వెళ్లే వారి సంఖ్యను బట్టి ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయి. గాజువాక, మురళీనగర్, మధురవాడ, బీచ్ రోడ్డు ప్రాంతాల నుండి వీటిని తీసుకోవచ్చు.పర్యటనలకు వెళ్లేవారి కోసం ప్రత్యేక వాహనాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రయాణికులు తమకు నచ్చిన ఆహారాన్ని స్వయంగా వండుకోవచ్చు. ఇందుకోసం వాహనంలోనే స్టవ్, మినీ కిచెన్ ఉంటాయి. కుటుంబ సభ్యులు సరదాగా కూర్చునేందుకు బల్లలు, కుర్చీలు, పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. మ్యూజిక్ నైట్, క్యాంప్‌ఫైర్ వంటి వినోద కార్యక్రమాలు కూడా అందిస్తున్నారు. ప్రయాణ దూరం, ఉండే రోజులను బట్టి రుసుము వసూలు చేస్తారు. వివిధ ప్యాకేజీలు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కారవాన్‌లను కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.. త్వరలోనే ప్యాకేజ్ వివరాలపై క్లారిటీ వస్తుందంటున్నారు.

# మంత్రులకు సీఎం ఫుల్ క్లాస్

**విజయవాడ, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** కారణాలు ఏమైనా కావచ్చు కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారా? అసెంబ్లీ సమావేశాల్లో కావాలనే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారా? ఇకపై వారి నోటికి కళ్లెం వేయాల్సిందేనా? కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబు మంత్రులకు ఏం చెప్పారు? నోరు జారిన ఎమ్మెల్యేలకు తాళం వేయాల్సిందేనని ఎందుకన్నారు? ఇవే ప్రశ్నలు చాలామంది ఎమ్మెల్యేలను వెంటాడుతున్నాయి. బాబు క్లాస్ వెనుక, ఇక వారికి నోళ్లకు తాళం. శుక్రవారం కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబు మంత్రులతో కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టానుసారంగా మాట్లాడారు. ఒకానొక దశలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేస్థాయికి వెళ్లారు. వెంటనే వాళ్లని పిలిపించుకుని మరీ క్లాస్ పీకారు. కేబినెట్ భేటీ తర్వాత కూడా ఇదే విషయంపై రియాక్ట్ అయ్యారు సీఎం చంద్రబాబు. ఇష్టానుసారంగా మాట్లాడే సభ్యులను నియంత్రించాల్సిన బాధ్యత జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులదేని తేల్చిచెప్పారు. ఇన్‌ఛార్జి మంత్రులకు-శాసనసభ్యులకు మధ్య సమన్వయం ఉండాల్సిందేనన్నారు. అది ఎక్కడో మిస్సవుతుందన్నారు. ఆ విషయాన్ని చాలామంది మంత్రులు మర్చిపోయినట్లు ఉన్నారంటూ క్లాస్ తీసుకున్నారు. ఇన్‌ఛార్జుల మంత్రులదే బాధ్యత. జిల్లాల్లో పాలనా వ్యవహారాలు చూడటానికి ఇన్‌ఛార్జి మంత్రులు అవసరం లేదన్నారు. అందుకు కలెక్టర్లు ఉన్నారని అన్నారట. ఎమ్మెల్యేలతో సమన్వయం, పొలిటికల్ మేనేజ్‌మెంట్, కూటమి పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులకు జిల్లాలో ఎమ్మెల్యేలపై నియంత్రణ లేకపోతే ఎలాని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో కొందరు ఎమ్మెల్యేలు తెలిసో తెలియకో పరిధులు దాటి ఉండవచ్చని, అలా జరగకుండా చూడాల్సింది ఇన్‌ఛార్జి మంత్రులేనన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఫ్లోర్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమని, ఆ బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులు తీసుకోవాలన్నది సీఎం మాట. మంత్రులు వారి వారి శాఖలకు సంబంధించి విపక్షాల నుంచి ఎలాంటి విమర్శలు రాకుండా చూసుకోవాలన్నారు. ఒకవేళ వస్తే వెంటనే వెంటనే కౌంటర్ ఇచ్చేదిగా ఉండాలన్నారు. మంత్రులు తాము ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాలకు ఆటో డ్రైవర్లకు ఆర్థికసాయం పంపిణీ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. కేబినెట్ సమావేశానికి నలుగురు మంత్రులు రాలేదు. వారిలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ జ్వరంతో బాధపడుతుండడంతో రాలేదు. మరో ఇద్దరు టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్ విదేశీ పర్యటనలో ఉన్న విషయం తెల్సిందే. సీఎం చంద్రబాబు.. మంత్రులకు క్లాస్ తీసుకున్న విషయం తెలియగానే కొందరు ఎమ్మెల్యేలు రకరకాలుగా ఆఫ్ ద రికార్డులో చర్చించుకుంటున్నారు. మొత్తానికి ఓవరాల్‌గా పరిశీలిస్తే ఇన్ ఛార్జ్ మంత్రులకు సీఎం చంద్రబాబు ఫుల్ రైట్స్ ఇచ్చినట్టు కనిపిస్తోంది

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో అక్టోబర్ 06వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు.

**గమనిక:** అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## నేడు స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవం

- జిల్లా స్థాయి కార్యక్రమం కలెక్టరేట్ మీటింగ్ హాలులో సాయంత్రం 5 గంటలకు ఏర్పాటు
- డీపీవో సుశీలా దేవి




తిరుపతి, సూర్య వాస్తవం, అక్టోబర్ 5: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో 06 అక్టోబర్ 2025 (సోమవారం)న స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు డిపిఓ సుశీల దేవి తెలిపారు. తిరుపతి జిల్లా స్థాయి కార్యక్రమం కలెక్టరేట్ మీటింగ్ హాలులో లో సాయంత్రం 5 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర (ూూూ) కార్యక్రమాల కింద స్వచ్ఛత కార్యకలాపాలకు చేసిన ప్రశంసనీయమైన పనిని గుర్తించడానికి ఈ అవార్డులు ఉద్దేశించబడ్డాయన్నారు. జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు పొందినవారు ఈ కార్యక్రమంలో పాల్గొని అవార్డులను స్వీకరించాలని డిపిఓ సూచించారు.

## మారనున్న ఆ 26 రోడ్లు

**విశాఖపట్టణం, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** విశాఖపట్నంలో రోడ్ల సదుపాయాలను మెరుగుపరిచే దిశగా వీఎంఆర్డీఏ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.174 కోట్లతో ఏడు రహదారులను నిర్మించనుంది. ఈ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలపగా.. వీఎంఆర్డీఏ టెండర్లను కూడా ఖరారు చేసింది. తాజాగా పనులు ప్రారంభించేందుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ రహదారులను భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ఒత్తిడిని తగ్గించేందుకు నిర్మించనున్నారు.విశాఖపట్నంలో రహదారి మౌలిక సదుపాయాలకు సంబంధించి కీలకమైన అడుగు పడింది. రూ.174 కోట్లతో ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ టెండర్లను ఖరారు చేయటంతో పాటుగా నిర్మాణ పనులను ప్రారంభించింది. 27 కిలోమీటర్ల మేరకు ఈ రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించే జాతీయ రహదారిపై ప్రయాణీకుల రద్దీని సులభతరం చేసేందుకు ఈ రోడ్లను నిర్మించనున్నారు.భోగాపురం చుట్టుపక్కల ప్రాంతాలైన భీమిలి, ఆనందపురం, గంభీరం, అడవివరం-సోంత్యం వంటి ప్రాంతాలలో ఈ రోడ్లు నిర్మిస్తున్నారు. వీఎంఆర్డీఏ , జీవీఎంసీ, రోడ్లు, భవనాల విభాగం సంయుక్తంగా ప్రతిపాదించిన 15 రోడ్లలో.. ఈ మేరకు ఏడు రోడ్లకు ప్రభుత్వం నుండి ఆమోదం లభించింది. వీటి పనులకు వీఎంఆర్డీఏ టెండర్లను ఖరారు చేసింది.2024లో విశాఖపట్నంలో జరిగిన సమీక్షా సమావేశంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కనెక్టింగ్ మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధికి అనుగుణంగా కనెక్టివిటీని మెరుగుపరచాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే కొన్ని నెలల క్రితం, ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా.. ప్రభుత్వం ఆమోదించింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా వీఎంఆర్డీఏ విశాఖపట్నంను అభివృద్ధి చేస్తుందని ఎంఖీఆం చైర్మన్ ఎం. ప్రణవ్ గోపాల్ ఇటీవల వెల్లడించారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు కీలకమైన రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.మరోవైపు ఈ ఏడు రోడ్లు త్వరలో అందుబాటులోకి రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ప్రయాణ ఒత్తిడిని తగ్గించే ముఖ్యమైన మార్గాలు. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరగా చేరుకోవడానికి ప్రయాణికులకు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. మరోవైపు ఈ ఏడు రోడ్లను ఒకే ప్యాకేజీ కింద పూర్తిచేయాలని వీఎంఆర్డీఏను ప్రభుత్వం ఆదేశించింది. వీటి వ్యయం రూ. 100 కోట్లు దాటిన నేపథ్యంలోఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్' కాంట్రాక్ట్ మోడల్ కింద ఏడు రోడ్లకు టెండర్లను ఒకే టెండర్‌గా పిలిచారు. తాజాగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , వీఎంఆర్డీఏ అధికారులు సింహాచలం సమీపంలోని అడవివరం ప్రాంతంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు.అడవివరం - గండిగుండం.. చిప్పాడ - పోలిపిల్లి.. నేరెళ్లవలస - తాళ్లవలస.. బోయపాలెం - మంగమారిపేట.. పరదేశిపాలెం - గంభీరం.. శివశక్తి నగర్ - ఉడా హరిత ప్రాజెక్టు.. గంభీరం - హైవే.. వరకు 26 కిలో మీటర్ల మేరకు ఈ రహదారులను నిర్మించనున్నారు. ఇక రహదారుల నిర్మాణంలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయేవారికి టీడీఆర్ లు ఇస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా ఈ రోడ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# ఎన్నో అందమైన మధుర జ్ఞాపకాలు..



80ల్లో వెండితెరపై రాణించిన దక్షిణాది, ఉత్తరాది నటీనటులుందరూ ఒకేచోట కలిశారు. ఆనాటి రోజుల్ని గుర్తు చేసుకుని సరదాగా గడిపారు. చిరంజీవి, వెంకటేష్, జాకీ ష్రాఫ్, ప్రభుతోపాటు మరో 27 మంది స్టార్స్‌ని ఒకేచోట చేర్చిన ఎయిటీస్ స్టార్స్ రీయూనియన్- స్నేహం, ఐక్యతను అద్భుతంగా చూపిన ఆత్మీయ వేదికగా నిలిచింది. మొత్తం 31 మంది స్టార్స్ కలిసి ఈనెల 4న చెన్నైలో సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ వేడుకల్లో తారలంతా అలనాటి విశేషాలను, జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ ఏడాది ఈ రీ-యూనియన్ వేడుకను రాజ్‌కుమార్ సేతుపతి, శ్రీప్రియ దంపతులు తమ ఇంట్లోనే జరిపారు.

లిస్సీ లక్ష్మి, పూర్ణిమ భగ్యరాజ్, ఖుష్బూ, సుహాసిని మణిరత్నం ఈ కార్యక్రమాన్ని కోఆర్డినేట్ చేశారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు హిందీ పరిశ్రమ నుండి కూడా స్టార్స్ వచ్చారు. దీనిపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'ఎయిటీస్ స్నేహితులతో ప్రతి రీయూనియన్ మధుర జ్ఞాపకాల వీధిలో ఒక నడకలా ఉంటుంది. నవ్వులు, ఆప్యాయత, పాత జ్ఞాపకాలు తలుచుకుంటూ ఆనందం, ప్రేమతో గడుస్తుంది. ఎన్నిసార్లు కలిసినా ప్రతి సారి కొత్తగా, మొదటిసారి కలిసినట్టే సంతోషంగా అనిపిస్తుంది' అని చిరంజీవి ట్వీట్‌లో పేర్కొన్నారు.

# 'మిరాయ్' టీమ్‌ని సర్‌ప్రైజ్ చేసిన దిల్‌రాజు



హీరో తేజా సజ్జా నటించిన చిత్రం 'మిరాయ్'. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయయాత్ర కొనసాగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన కలెక్షన్స్‌తో దూసుకెళ్తోంది. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా ఈ సీజన్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. తాజాగా నిర్మాత దిల్ రాజు మిరాయ్ టీంని అభినందించారు. ఈ సినిమా విజయాన్ని పురస్కరించుకొని హీరో తేజసజ్జా కోసం తమ ఇంట్లో ఆత్మీయంగా ఒక వేడుక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తేజసజ్జాతో పాటు డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేసుకున్నారు.

ఇది అభిమానం, అభినందనలతో కూడిన ఒక అద్భుతమైన సందర్భంగా నిలిచింది. "మిరాయ్' ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్‌లో రూ.150 కోట్లకి పైగా వసూలు చేసింది. నార్త్ అమెరికాలో 3 మిలియన్ డాలర్ల మార్క్‌ని దాటింది. రితికా నాయక్ హీరోయిన్‌గా, మనోజ్ మంచు, శ్రీయా శరణ్ ముఖ్యపాత్రల్లో నటించిన ఈ చిత్రం యాక్షన్ సన్నివేశాలు, విజువల్ ప్రెజెంటేషన్‌తో పాటు కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం మిరాయ్ థియేటర్స్‌లో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఇటీవల విడుదలైన చిత్రాల్లో ఈ సినిమా విశేష ప్రేక్షకాదరణతో మంచి కలెక్షన్లను కలెక్ట్ చేస్తోంది. అలాగే 'వైబ్ ఉందిలే'.. పాటను జత చేశాక సినిమా మరింత మందికి రీచ్ అయ్యింది. ఈ పాట సినిమా విడుదలకు ముందే హిట్‌సాంగ్‌గా నిలిచింది' అని చిత్ర యూనిట్ తెలిపింది.

# 'సింగారి' సందడి మొదలైంది



హీరోప్రదీప్ రంగనాథన్ పాన్ ఇండియా మూవీ 'డ్యూడ్'తో అలరించడానికి రెడీ అవుతున్నారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు.

'ప్రేమలు' వంటి అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. రీసెంట్‌గా విడుదలైన 'బూమ్ బూమ్, బాగుందు పో' సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమా నుంచి థర్డ్ సింగిల్ 'సింగారి' సాంగ్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పాటను స్వయంగా సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ స్వర పరచి పాడారు. ఎనర్జిటిక్ బీట్స్, క్యాచీ లిరిక్స్, యూత్ ఎనర్జీ ఈ సాంగ్‌ని ఒక ఫన్ ప్యాకేజ్‌లా మార్చేశాయి. రామజోగయ్య శాస్త్రి రాసిన ఆకట్టుకునే లిరిక్స్ సాంగ్‌కి అదనపు ఉత్సాహం తీసుకొచ్చింది.

ఫన్‌ఫుల్‌గా వినిపించే ఈ ట్రాక్ అందరికీ కనెక్ట్ అవుతుంది. ప్రదీప్ అద్భుతమైన కామిక్ టైమింగ్‌తో సాగే సన్నివేశాలు పాటకు మరింత మజాను తెచ్చాయి. సాయి అభ్యంకర్ తన ఫస్ట్ ఫీచర్ ఫిల్మ్ మ్యూజిక్ తోనే మంచి ఇంప్రెషన్ క్రియేట్ చేశాడు. ఇప్పటికే అన్ని భాషల యువతరంలో సాంగ్స్ పాపులర్ అవుతున్నాయి. ఈనెల 17న దీపావళి సందర్భంగా తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. రోహిణి మొల్లెటి, హృదు హరూన్, ద్రవిడ్ సెల్వం తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: కీర్తిశ్వరన్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, సిఈఓ : చెర్రీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అనిల్ యెర్నేని, సంగీతం: సాయి అభ్యంకర్.



# ఐదోసారి ఉతికేశారు



## పాకిస్తాన్‌పై భారత్ ఘన విజయం
## వన్డే వరల్డ్‌కప్‌లో 5-0తో అజేయ రికార్డు
## భారత్ 247/10, పాకిస్తాన్ 159/10

అమ్మాయిలూ అదరగొట్టారు. పొరుగు దేశం పాకిస్తాన్‌పై అజేయ రికార్డు కొనసాగించారు. పాకిస్తాన్‌పై వరుసగా 12వ మ్యాచ్‌లో విజయభేరి మోగించిన టీమ్ ఇండియా.. ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్‌లో ఐదోసారి జైత్రయాత్ర సాగించింది. ఆదివారం కొలంబోలో జరిగిన వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై భారత్ 88 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ప్రపంచకప్ గ్రూప్ దశలో భారత్‌కు ఇది వరుసగా రెండో విజయం కాగా.. పాకిస్తాన్‌కు ఇది వరుసగా రెండో పరాజయం. ఐసీసీ మహిళల 2025 వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ జోరు కొనసాగుతుంది. గువహటిలో శ్రీలంకపై సూపర్ విక్టరీ సాధించిన టీమ్ ఇండియా..కొలంబోలో పాకిస్తాన్‌ను చిత్తు చేసింది. 248 పరుగుల ఛేదనలో పాకిస్తాన్ అమ్మాయిలు 43 ఓవర్లలో 159 పరుగులకే చేతులెత్తేశారు. భారత బౌలర్లు క్రాంతి గౌడ్ (3/20), దీప్తి శర్మ (3/45), స్నేహ్ రానా (2/38)లు వికెట్ల వేటలో విజృంభించారు. పాక్ బ్యాటర్ సిద్రా ఆమిన్ (81, 106 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) అర్థ సెంచరీతో ఒంటరి పోరాటం చేసింది. కానీ సహచర బ్యాటర్ల నుంచి సహకారం దక్కలేదు. ఓపెనర్లు మునీబా అలీ (2), సదాఫ్ (6) సహా అలియా రియాజ్ (2), ఫాతిమా సనా (2), సిద్రా నవాజ్ (14)లు తేలిపోయారు. నటాలీ పర్వేజ్ (33, 46 బంతుల్లో 4 ఫోర్లు) మాత్రమే ఆమిన్‌కు కాసింత సహకారం అందించింది. అయినా, ఆ జట్టు 159 పరుగులకే ఆలౌటై 88 పరుగుల తేడాతో దారుణ పరాజయం చవిచూసింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 247/10 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో ఎవరూ అర్థ సెంచరీ సాధించలేదు, కానీ బ్యాటర్లూ సమిష్టిగా పరుగులు రాబట్టారు. హర్లీన్ డియోల్ (46, 65 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), జెమీమా రొడ్రిగస్ (32, 37 బంతుల్లో 5 ఫోర్లు), రిచా ఘోష్ (35 నాటౌట్, 20 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), దీప్తి శర్మ (25, 33 బంతుల్లో 1 ఫోర్), స్నేహ్ రానా (20, 33 బంతుల్లో 2 ఫోర్లు) రాణించారు. ఓపెనర్లు ప్రతీకా రావల్ (31), స్మృతీ మంధాన (23), హర్మన్‌ప్రీత్ కౌర్ (19) సైతం మెరిశారు. పాకిస్తాన్ బౌలర్లలో డయాన్ బేగ్ (4/69) నాలుగు వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకుంది. భారత్ తన తర్వాతి మ్యాచ్‌లో గురువారం విశాఖపట్నంలో దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

# ధోనీ నాయకత్వంలో ఒక్క మ్యాచ్ ఆడలేకపోయా: సూర్యకుమార్



టీమిండియా స్టార్ బ్యాటర్, ప్రస్తుత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన కెరీర్‌కు సంబంధించి ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. ఎందరో దిగ్గజాల సారథ్యంలో ఆడినప్పటికీ, ఒక విషయంలో మాత్రం తనకు తీరని లోటు ఉందని మనసులో మాట బయటపెట్టాడు. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ నాయకత్వంలో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోవడంపై తన ఆవేదన వ్యక్తం చేశాడు.

"ధోనీ భారత జట్టు సారథిగా ఉన్నప్పుడు, అతడి కెప్టెన్సీలో ఒక్క మ్యాచ్ అయినా ఆడాలని నేను బలంగా కోరుకునేవాడిని. కానీ, ఆ అవకాశం నాకు రాలేదు" అని సూర్య తెలిపాడు. ఐపీఎల్‌లో ప్రత్యర్థులుగా ఆడినప్పుడు కూడా, ధోనీ ప్రశాంతత చూసి ఆశ్చర్యపోయేవాడినని చెప్పాడు. "స్టంప్స్ వెనుక అంత ఒత్తిడిలోనూ అతడు ఎంతో కూల్‌గా ఉండేవాడు. ఆ ఒత్తిడిని జయిస్తూ ప్రశాంతంగా ఎలా ఉండాలో ధోనీ నుంచే నేర్చుకున్నాను" అని సూర్య వివరించాడు.

ఇక విరాట్ కోహ్లీ కెప్టెన్సీ గురించి మాట్లాడుతూ, అతడి సారథ్యంలోనే తాను అంతర్జాతీయ అరంగేట్రం చేశానని గుర్తుచేసుకున్నాడు. "కోహ్లీ ఒక 'టాస్క్ మాస్టర్'. ఆటగాళ్ల నుంచి అత్యుత్తమ ప్రదర్శన రాబట్టడానికి కఠినమైన లక్ష్యాలు నిర్దేశిస్తాడు. మైదానంలోనూ, బయట కూడా ఎంతో ఉత్సాహంగా ఉంటూ మిగతా కెప్టెన్లకు భిన్నంగా కనిపిస్తాడు" అని కొనియాడాడు.

అదే సమయంలో, తాను ఎక్కువగా ఆడింది మాత్రం రోహిత్ శర్మ నాయకత్వంలోనే అని సూర్య పేర్కొన్నాడు. "భారత జట్టుతో పాటు ఐపీఎల్‌లోనూ రోహిత్ కెప్టెన్సీలో ఆడాను. తన చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరినీ సౌకర్యంగా ఉంచేందుకు రోహిత్ ప్రయత్నిస్తాడు. ముఖ్యంగా యువ ఆటగాళ్లకు 24/7 అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తాడు" అని సూర్య ప్రశంసించాడు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# టమోటా రేటు ఢమాల్

## పత్తికొండలో టమోటా కేజీ రూ. 1



**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు ఈరోజు పత్తికొండ మార్కెట్‌కు తీసుకొచ్చారు. అయితే మార్కెట్‌లో ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. కిలో ధర రూపాయికి పతనం అయింది. దీంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారు. తెచ్చిన మొత్తం టమాటాలను రోడ్డుపై పారబోసి ఆందోళనకు దిగారు. తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. టమాటా పంటకు గిట్టు కల్పించాలని, అలాగే పత్తికొండ సమీపంలో నిర్మాణమవుతున్న టమాటా జ్యూస్ ఫ్యాక్టరీని త్వరగా పూర్తి చేయాలని కోరారు.

## ఘనంగా విజయదశమి ఉత్సవం





**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** పత్తికొండలోని ఏవిఆర్ స్కూల్ సంఘర్షతరాష్ట్రీయ స్వయంసేవ సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పత్తికొండలోని ఏవిఆర్ స్కూల్లో విజయదశమి ఉత్సవం జరిగిందనీ జిల్లా సహా వ్యవస్థాపనకు బియ్యం రామలింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సత్యనారాయణ రెడ్డి చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ పత్తికొండ గవర్నమెంట్ హాస్పిటల్ వక్తగా అంబలి గణేష్ విభాగ్ వ్యవస్థ ప్రముఖు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవకు సంఘ కార్యకర్తలు, హిందూ బంధువులు నగర ప్రజలు పాల్గొన్నారు.

## స్థానిక వ్యూహాల్లో


# కమలం నేతలు

**హైదరాబాద్, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** తెలంగాణలో స్దానిక సంస్దల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుండి ప్రధాన రాజకీయ పార్టీలు గెలుపు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. స్థానిక ఎన్నికలంటే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందనే టాక్ ఉన్నప్పటికీ, మేమెక్కడా తగ్గేదే లేదంటున్నాయి బిజేపి ,బీఆర్ ఎస్ పార్టీలు. ముఖ్యంగా బిజేపి ఈసారి లోకల్ వార్ లో సత్తా చాటేందుకు సర్వశక్తులు ఒడ్డుతోంది. అర్బన్ ప్రాంతాల్లోనే పట్టుందనేది కేవలం రూమర్లు మాత్రమే , బిజేపి బలం గ్రామీణ ఓటర్లేనని నిరూపించేందుకు ఇప్పటికే క్యాడర్ ను సన్నద్ధం చేస్తోంది.తెలంగాణ బిజేపికి 8 మంది ఎమ్మెల్యేలు, మరో 8 మంది ఎంపీలు ఉన్నారు.ఎనిమిది మంది ఎమ్మెల్యేలలో ఏడుగురు గ్రేటర్ బయట గెలిచినవారే. ఎనిమిది ఎంపీల విషయానికి వస్తే , వీరు గెలిచిన పార్లమెంట్ నియోజకవర్గాలు ఎక్కువ గ్రామీణ ప్రాంతాలున్న నియోజకవర్గాలే. ఇది చాలదా మా గెలుపు ఏ స్దాయిలో ఉంటుందో చూపించడానికి అంటోంది కమలం పార్టీ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ స్దానిక సంస్దల ఎన్నికల్లో పోటీ చేస్తాం. గ్రామస్దాయి సర్పంచ్ నుండి జిల్లా స్దాయి జెడ్ పీటిసీ వరకూ బిజెపి అభ్యర్దులను పోటీకి దించడంతోపాటు, కాంగ్రెస్ ,బిఆర్ ఎస్ ను అధిగమించి , నెంబర్ వన్ స్దానాలు మేమే సాధిస్తామంటున్నారు ఆ పార్టీ కీలకనేతలు. బిజేపికి గ్రామీణ ప్రాంతాల్లో బలమైన క్యాడర్ ఇప్పటి వరకూ లేదు. క్షేత్రస్దాయిలో బలమైన నాయకులు లేరు. ప్రకటించిన స్దాయిలో అభ్యర్దులను ఈ స్దానిక సంస్దల ఎన్నికల్లో పోటీకి దింపాలన్నా, అంతలా సై అంటూ దూకే అభ్యర్దులు ఇప్పటి వరకూ లేరు. బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పగ్గాలు చేపట్టిన తరువాత , పార్టీలోకి వలసలు ఆహ్వానించినా, బిజేపి తలుపులు ఓపెన్ చేసి పెట్టినా, ఆశించిన స్దాయిలో పార్టీలోకి చేరికలు కనిపించలేదు. మరీ ముఖ్యంగా జిల్లా, గ్రామీణ స్దాయిలో బలమైన క్యాడర్ చేరిన దాఖలాలు లేవు.కానీ బిజేపి లెక్కలు మాత్రం మరోలా ఉన్నాయి. తెలంగాణలో గతంలో జరిగిన స్దానిక ఎన్నికల్లో బిజేపికి 8మంది ఎమ్మెల్యేలు, 8మంది ఎంపీలు లేరు. అందులోనూ పార్టీకి దగ్గరైన రూరల్ ఓటింగ్ ఈ స్దాయిలో లేదు. ఇదే ధీమా కమలం పార్టీలో కనిపిస్తోంది. స్దానిక ఎన్నికల్లో గతంతో కంటే మా బలం పెరిగింది, ఇప్పుడు నెంబర్ గేమ్ లో మేము గెలుస్తామంటోంది. తెలంగాణ రూరల్ ఏరియాలో 38శాతం ఓటు బ్యాంక్ మాదేనంటూ కమలం పార్టీ కాన్ఫిడెన్స్ తో ఉంది.ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఇప్పటికే రెండు దశలుగా స్దానిక ఎన్నికల వ్యూహాలపై వర్క్ షాపులు నిర్వహించింది బీజేపి. అంతేకాదు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుందంటే అది కేంద్రం ఇచ్చే నిధులతోనే అనే విషయాలను బలంగా ఓటర్లకు చెప్పే ప్రయత్నం చేస్తోంది. ఈ సారి బిజేపికి అవకాశం ఇస్తే గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామనే అంజెడాతో ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్దమైయ్యింది. కేంద్రం ఇచ్చే నిధులను గ్రామాల అభివృద్ధికి వాడకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు దారిమళ్లిస్తున్నాయని ఆరోపిస్తోంది. తాము అధికారంలోకి వస్తే గ్రామాలు, మండలాలు, జిల్లా స్దాయి వరకూ గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామని, అవినీతికి తావులేని పాలన అందిస్తామని క్షేత్రస్దాయిలో వినత్న ప్రచారానికి శ్రీకారం చుట్టింది.అంతేకాదు , కాంగ్రెస్ , బిఆర్ ఎస్ లో సీటు దక్కని అభ్యర్దులను పార్టీలోకి ఆహ్వానించి , బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా ముందుకు వెళుతోంది తెలంగాణ బిజేపి. ఇదిలా ఉంటే వచ్చే అంసెబ్లీ ఎన్నికల్లో బిజేపి నుండి ఎమ్మెల్యే సీటు ఆశించే? అభ్యర్దులను సైతం అవసరమైతే జెడ్పీటీసీ లుగా ఈ ఎన్నికల్లో పోటీలో నిలిపేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.




## ఉల్లి రైతన్న కంట

# రక్త కన్నీరు



ఉల్లి.. రైతు కంట కన్నీరు పెట్టిస్తున్నది. రోజురోజుకూ ఉల్లి ధర పడిపోతుండడంతో రైతులు దిక్కుతోచని స్థితి లో ఉన్నారు. లాభాలు లేకున్నా ఫర్వాలేదు.. కానీ పెట్టుబడులు వస్తే చాలు అనే ఆలోచనలో అన్నదాతలు ఉన్నా రు.అష్టకష్టాలు పడి పండించిన పంటకు ఒక్కసారిగా గిట్టుబాటు ధర పడిపోవడంతో రైతులకు ఏమి చేయాలో పాలుపోవడంలేదు. .

- పెట్టిన పెట్టుబడి గిట్టుబాటు ధర లేక గిలగిల
- పంటను వ్యవసాయ క్షేత్రంలోనే వదిలేస్తున్న వైనం
- అప్పులపాలవడంతో కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు

**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** రాష్ట్రంలోనే ఉల్లి పంట సాగులో మొదటి స్థానంలో ఉన్న ఉమ్మడి కర్నూలు జిల్లా రైతులకు ఆ ఉల్లి కన్నీళ్లు పెట్టిస్తోంది. ధర రోజురోజుకు పతనం కావడంపై ఇదేమీ ఘోరమంటూ రైతులు లబోదిబోమంటున్నారు. ఉల్లి పంటను విక్రయిస్తే పెట్టిన పెట్టుబడి గిట్టుబాటు అవడం లేదు. పంట చేతికొచ్చే





సమయంలోనే ఉల్లిగడ్డ ధర పడిపోతుందని, నిల్వ చేసుకుందామంటే పాడైపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తగ్గిన ధరలతో ఉల్లిగడ్డను అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఉల్లి గడ్డ ధర పడిపోవడంతో పంటను వ్యవసాయ క్షేత్రంలోనే వదిలేస్తున్నారు. కొందరు రైతులు మద్దతు ధర లేకపోవడంతో పంటను పొలంలోనే వదిలేస్తున్నారు. పంట పండించడానికి భూమిని చదును చేసింది బయట నుండి అప్పులు చేసి పంట పండిస్తే పండిన పంట ప్రయోజనం లేక రైతులు అప్పుల పాలవుతున్నారు. పత్తికొండ మండలం పెద్దహుల్తి రైతు విశ్వనాథ్ ఎకరాకు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి అప్పులో కురుకుపోయాను అంటూ తన ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు. కనీసం కూలీల ఖర్చులు కూడా రావడం లేదంటూ వాపోతున్నడు. వ్యయ ప్రయాసలకోర్చి దిగుబడిని మార్కెట్‌కు తెస్తే కోనేవారే కరువయ్యారని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. కనీసం పంట పెట్టుబడి ఖర్చులైనా వచ్చేలా చూడాలంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కూటమి సర్కార్ ఉల్లి రైతులను ఏ విధంగా ఆదుకుంటుందో వేచి చూడాలి.

# రేపు నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

## భద్రత ఏర్పాట్ల తనిఖీలో భాగంగా ఎస్పీతో కలిసి పర్యటన ప్రాంతాలను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్







**తిరుపతి, సూర్య వాస్తవం, అక్టోబర్ 5:** ఈ నెల 07 న చంద్రగిరి మండలం నారావారిపల్లె లో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పర్యటించనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లలో చిన్నపాటి లోపాలకు తావివ్వరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నం పోలీస్ గెస్ట్ హౌస్ నందు సిఎం పర్యటన ఏర్పాట్లపై %ూూూ% లో( ముందస్తు భద్రత లైజన్) జిల్లా జాయింట్ కలెక్టర్ , జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రగిరి మండలం నారావారిపల్లెలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి ఈ నెల 07 న మంగళవారం రానున్నారని, ముందుగా అగ్రికల్చర్ యూనివర్సిటీ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకుని అనంతరం రోడ్డు మార్గాన నారావారిపల్లెకు వెళ్లనున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ, హెలిపాడ్ వద్ద బారికేడ్ ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ తదితర ఏర్పాట్లపై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమీక్ష అనంతరం అగ్రికల్చర్ యూనివర్సిటీ హెలిప్యాడ్, నారావారి పల్లెలో ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను జిల్లా జాయింట్ కలెక్టర్ , ఎస్పీ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం సెక్యూరిటీ అధికారులు, అదనపు ఎస్పి లు రవి మనోహరాచారి, శ్రీనివాస రావు, నాగభూషణరావు, వెంకట రాముడు, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, డి.పి. ఓ సుశీల దేవి, ఆర్ అండ్ బి ఎస్.ఈ. రాజా నాయక్ , డీఎస్ఓ, డి ఎం అండ్ హెచ్ ఓ, అగ్నిమాపక సిబ్బంది, జిల్లా అధికారులు, చంద్రగిరి, తిరుపతి తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.





PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI )